RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 362 ఆదివారం 03 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## గెలిచినా, ఓడినా

# కాంగ్రెస్ ప్రజల్లోనే ఉంటుంది

- మోదీని తప్పించాలని గతంలో వాజపేయి, ఇప్పుడు మోహన్ భాగవత్ ప్రయత్నించారు కానీ
- 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని భాగవత్ చెప్పారు కానీ మోదీ సిద్ధంగా లేరన్న ముఖ్యమంత్రి
- మోదీకికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతారని వ్యాఖ్య
- బీజేపీకి 150 సీట్లు దాటకుండా చూస్తామన్న రేవంత్ రెడ్డి
- రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతారని ఆయన తెలిపారు
- బీజేపీ, బీఆర్ఎస్, జేడీఎస్, బీజేడీ, ఆర్జేడీ వంటి ఇతర పార్టీలన్నీ స్వాతంత్య్రం తర్వాత పుట్టుకొచ్చాయని ఆయన వ్యాఖ్యానించారు
- కాంగ్రెస్ గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉంటుందని, కానీ ఇతర పార్టీలు గెలిస్తే కుర్చీలో, ఓడిపోతే ఇంట్లో ఉంటాయని ఎద్దేవా చేశారు



75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ సూచించారని, అయితే మోదీ మాత్రం అందుకు సిద్ధంగా లేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మోదీని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజపేయి, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారని ఆయన అన్నారు. కానీ అది వారి వల్ల కాలేదని, రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతారని ఆయన తెలిపారు.ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ - మిగతా 2 లో

## మంత్రి కొండా సురేఖపై

# కేసు నమోదుకు నాంపల్లి కోర్టు ఆదేశం

- కేటీఆర్ వేసిన పరువునష్టం దావా కేసులో కొండా సురేఖపై కేసు నమోదుకు ఆదేశం
- కొండా సురేఖపై ఆగస్టు 21 లోపు క్రిమినల్ కేసు నమోదు చేసి నోటీసు జారీ చేయాలన్న కోర్టు
- కేటీఆర్‌పై కొండా సురేఖ నిరాధారమైన ఆరోపణలు చేశారన్న పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవించింది
- ఫిర్యాదుతో పాటు సాక్ష్యుల వాంగ్మూలాలు, డాక్యుమెంట్లు పరిశీలించిన తర్వాత, నిందితురాలు కొండా సురేఖపై ప్రాథమిక కేసు ఉన్నట్లుగా కోర్టు గుర్తించింది
- ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్‌తో పాటు సమంత విడాకుల వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె. తారక రామారావుపై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖ



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువునష్టం దావా కేసులో మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన నేపథ్యంలో నిందితురాలు కొండా సురేఖపై 21 ఆగస్టు 2025 లోపు క్రిమినల్ కేసు నమోదు చేసి, నోటీసు జారీ చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై కొండా సురేఖ నిరాధారమైన ఆరోపణలు చేశారన్న పిటిషనర్? తరపు న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవించింది.క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోర్టు ఆదేశం : ఫిర్యాదుతో పాటు - మిగతా 2 లో

## హిమాచల్‌లో జలవిలయం..

# కూలిన డ్యామ్



2 లో

హిమాచల్ ప్రదేశ్ కులులో క్లౌడ్‌బరస్ట్ బీభత్సం

మలానా- హైడ్రోపవర్ ప్రాజెక్ట్ డ్యామ్ పూర్తిగా ధ్వంసం

వరదల్లో చిక్కుకున్న సుమారు 30 మంది..

సొరంగంలో కార్మికులు

కొట్టుకుపోయిన వంతెనలు, వాహనాలు, ఇళ్లు

రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్, పోలీస్ బృందాలు

## 140 కోట్ల మంది ప్రజల ఐక్యతే

# ఆపరేషన్ సిందూర్

- మహాదేవ్ ఆశీర్వాదంతో పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం
- వారణాసిలో మోదీ పర్యటన
- ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకున్నామని వెల్లడి
- ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ తన రుద్ర రూపాన్ని ప్రదర్శించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు
- భారత్‌పై దాడి చేసే వారిని పాతాళంలో ఉన్నా వదిలే ప్రసక్తి లేదనే సంకేతం ఇచ్చిందని తెలిపారు
- పహల్గాం ఉగ్రదాడిలో జరిగిన నష్టానికి ప్రతీకారం తీర్చుకున్నామని పేర్కొన్నారు
- వారణాసిలో రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు



ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ తన రుద్ర రూపాన్ని ప్రదర్శించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్‌పై దాడి చేసే వారిని పాతాళంలో ఉన్నా వదిలే ప్రసక్తి లేదనే సంకేతం ఇచ్చిందని తెలిపారు. ఆ భగవంతుడి ఆశీర్వాదంతో పహల్గాం ఉగ్రదాడిలో జరిగిన నష్టానికి ప్రతీకారం తీర్చుకున్నామని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోదీ వారణాసిలో రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ మేరకు మాట్లాడారు.'పహల్గాం దాడిలో 26 మంది అమాయక పౌరులను నిర్దాక్షిణ్యంగా చంపారు. నా కుమార్తెల సిందూరానికి ప్రతీకారం తీర్చుకుంటానని నేను ప్రతిజ్ఞ చేశా. ఆ మహాదేవ్ ఆశీర్వాదంతో దానిని నెరవేర్చాను. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని మహాదేవ్ పాదాలకు అంకితం చేస్తున్నా. శివుడు మంగళకరమైనవాడు. కానీ ఉగ్రవాదం తలెత్తినప్పుడు ఆ మహాదేవుడు - మిగతా 2 లో

## హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్యలకు చెక్

ఇకపై రోప్ వే లో గాల్లోనే

హైదరాబాద్ లో జనాభా నిత్యం పెరిగిపోతోంది

2025 లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత జనాభా కోటీ 13 లక్షల 30 వేలు

గోల్కొండ నుంచి కుతుబ్ షాహి టూంబ్స్ వరకు.. తర్వాత ట్యాంక్ బండ్, మీరాలం ట్యాంక్ వద్ద రోప్‌వే లు



2 లో

## మహిళలకు ఉచిత బస్సు

# పథకంపై ఆర్టీసీ సన్నద్ధత

- ఆ బస్సులు కూడా కీలకం కానున్నాయి!
- జోన్లవారీగా అధికారులు,డిపో మేనేజర్లతో సమీక్షలు
- తొలుత మూడు నెలలు అధిక రద్దీ ఉంటుందని అంచనా
- ఉచిత ప్రయాణం అమలు ఉన్న బస్సుల్లో మహిళలకువేరుగా జీరో టికెట్లు
- మగవారికి సాధారణ టికెట్లు
- ఎక్కువ బస్సులు అందుబాటులో ఉండేలా చూడటం, అదనపు డ్రైవర్లను సమకూర్చుకోవడం, కండక్టర్లకు శిక్షణపై అధికారులు దృష్టి
- సంస్థలో 11,449 బస్సులు ఉండగా, అందులో పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు అన్నీ కలిపి 8,548 (74 శాతం) ఉన్నాయి





మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఈ నెల 15 నుంచి ప్రారంభించనుండటంతో దీనికి ఏపీఎస్‌ఆర్టీసీ సన్నద్ధమవుతోంది. ఎక్కువ బస్సులు అందుబాటులో ఉండేలా చూడటం, అదనపు డ్రైవర్లను సమకూర్చుకోవడం, కండక్టర్లకు శిక్షణపై అధికారులు దృష్టిపెట్టారు. సంస్థలో 11,449 బస్సులు ఉండగా, అందులో పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు అన్నీ కలిపి 8,548 (74 శాతం) ఉన్నాయి. పథకం అమలులో ఇవే కీలకం కానున్నాయి. సాధారణంగా ప్రతి డిపోలో కొన్ని బస్సులు స్పేర్ కింద పక్కన పెట్టేవి కూడా ఆగస్టు 15 నుంచి ఈ బస్సులనూ రోడ్డెక్కించనున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం - మిగతా 2 లో

# రైతుల ఖాతాల్లోకి రూ.7000

- 'అన్నదాత సుఖీభవ'కు చంద్రబాబు శ్రీకారం!
- 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,000 జమ
- ఏటా రూ.20,000 ఇస్తామన్న హామీలో భాగంగా తొలి విడత సాయం విడుదల
- ప్రకాశం జిల్లా, దర్శి మండలం వీరాయపాలెంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం
- వ్యవసాయానికి సాంకేతికతను జోడించి రైతులకు అండగా ఉంటామని వెల్లడి
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పయాణం అమలు చేస్తామని ప్రకటన



ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీని నెరవేర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేసింది. సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత ముఖ్యమైన 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెం గ్రామంలో పచ్చని పొలాల మధ్య రైతన్నలతో కలిసి ఆయన ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి తొలి విడతగా రూ.7,000 చొప్పున నేరుగా జమ చేశారు.ఈ పథకం కింద రైతులకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.5,000, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ వాటాగా రూ.2,000 కలిపి మొత్తం రూ.7,000 - మిగతా 2 లో

## జగన్‌పై తీవ్రంగా మండిపడిన

# హోంమంత్రి వంగలపూడి అనిత


- జగన్‌కు కేజీకి, టన్నుకు తేడా తెలియదని ఎద్దేవా
- మామిడి కాయలు తొక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుందని విమర్శ
- రైతుల విషయంలో రాజకీయం చేయవద్దని హితవు
- మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత తీవ్రంగా విమర్శలు గుప్పించారు
- రాజకీయం చేసేందుకు వైసీపీ నాయకులు వ్యవసాయాన్ని అడ్డుపెట్టుకుంటున్నారని విమర్శించారు



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత తీవ్రంగా విమర్శలు గుప్పించారు. పొగాకు రైతుల వద్దకు వెళ్ళిన జగన్మోహన్ రెడ్డి కేజీకి, టన్నుకు తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆమె దుయ్యబట్టారు. మామిడి రైతుల వద్దకు వెళ్లి మామిడి కాయలు తొక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు.గజపతి నగరం వ్యవసాయ మార్కెట్ యార్డులో 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' తొలి విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల విషయంలో రాజకీయం చేయరాదని హితవు పలికారు. - మిగతా 2 లో

# సంపాదకీయం

## మూఢ విశ్వాసాలు సంస్కృతిలో భాగమా



ఆచార వ్యవహారాలు ప్రజల జీవన విధానాల్లో భాగంగా, సామరస్యంగా పాటించుకోవాలి. ప్రజలు సాధారణ ధోరణిలో జరుపుకొనే ఈ పర్వాలను ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేయడం వల్ల ఇవి రాజకీయాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఒక జాతి సాంస్కృతిక ఆచారాలు, పండుగల నిర్వహణ ప్రభుత్వ బాధ్యత కాదు. దాని కోసం ఖజానా నిధులు, అధికార యంత్రాంగ వినియోగం అనవసరం. వాటిని ఆయా జాతుల ప్రజలే సొంత వనరులతో జరుపుకుంటారు. తరతరాలుగా ఇలాగే అవి కొనసాగుతున్నాయి. బతుకమ్మ తెలంగాణ మహిళల ఇష్టమైన పండుగ. పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడడం ఓ సాంస్కృతిక సమారోహం. ఆ పాటల్లో స్త్రీల జీవితాలకు చెందిన గొప్ప సాహిత్యం ఉంది. ఆ పండుగ ఎలా పుట్టింది అనడానికి ఎన్ని కథనాలున్నా అవన్నీ అప్రస్తుతం. కొత్త బట్టలు, ఆట పాటలు, పుట్టింటికి ప్రయాణం, బంధు మిత్రుల ప్రేమపూర్వక ఆలింగనాలు, సుఖదుఃఖాల ప్రస్తావనలు ఇవన్నీ ఆడజన్మకు ఏడాదికోసారి దొరికే అపురూప కానుకలు. ఇవి చాలు బతుకమ్మను కొలవడానికి. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ ఓ అంశమైంది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పండుగ ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతోందని ఓ వాదన మొదలైంది. తెలంగాణ వచ్చాక ఏర్పడ్డ ప్రభుత్వం జనాన్ని ఆకట్టుకునేందుకు బతుకమ్మను ప్రభుత్వం తరఫున నిర్వహించడం మొదలుపెట్టింది. స్టేడియంలలో వేలాది మంది మహిళలతో బతుకమ్మ ఆటలను ఏర్పాటు చేసింది. బుక్ రికార్డుల కోసం ఊర్లో చేసుకొనే పండుగను నగరంలోకి తెచ్చింది. ఆఫీసుల్లో ఉద్యోగినులతో వాటి నిర్వహణ చేపట్టింది. నోరారా పాడే బతుకమ్మ పాటలను డీజే సౌండ్‌గా మార్చింది. చప్పట్లు కొడుతూ సాగే తంతును దాండియా స్థాయికి తీసుకెళ్ళింది. రాష్ట్ర నిధులను వెచ్చించి ప్రభుత్వం చేస్తున్న ఈ తీరు బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని కనుమరుగు చేస్తోంది. ఈ కాలుష్యం ద్వారా బతుకమ్మ చివరకు ఓ హంగామాగా మారిపోయింది.బోనాలు జంట నగరాల్లో సాగే సామూహిక పర్వం. వాటి నిర్వహణ పిల్లలు జడుసుకొనేలా ఉంటోంది. వాయిద్య చప్పుళ్లతో నగరం మారుమోగిపోతుంది. ఈ ముగింపుగా 'రంగం' అనే భవిష్యవాణి పలికే కార్యక్రమం ఉంటుంది. నగరానికి చెందిన ఒక జోగిని కుటుంబంలోని స్త్రీలు వారసత్వ రీతిలో ఈ భవిష్యవాణిని వినిపిస్తున్నారు. మహంకాళి దేవత ఆవహించి ఆమెతో ఈ వాణిని పలికిస్తుందని భక్తుల నమ్మకం. ఈసారి ఆమె నోటి వెంట 'తనకు రక్తం చూపించకపోతే ఊరుకోను' అని మాట వచ్చింది. కొంతకాలంగా ఆ ఆలయంలో కోడి, మేక లాంటి జంతు బలులను నిషేధించారట. దానికి కోపగిస్తూ 'నాలుగు కాళ్ల లేదా చిన్న జీవి అయినా సరే.. కొద్దిగానైనా రక్తం చూపించాలని' ఆ మాతంగి పలికారు. దేవత ఆవహింపు అనే దానిని విజ్ఞానశాస్త్రం ఒప్పుకోదు. అయినా భక్తుల నమ్మకమే ఇక్కడ ప్రధానం. 'రంగం' ఆ పర్వదిన ప్రహసనం మాత్రమే. ప్రజల భక్తి విశ్వాసాలకు సంబంధించిన విషయం. అయితే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓ మంత్రి మాట్లాడుతూ, నిషేధించిన జంతుబలుల గురించి ప్రభుత్వం పరిశీలిస్తుందని, భవిష్యవాణిలో చెప్పినట్లుగా అన్ని జాగ్రత్తలు చేపడతామని అన్నారు. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వ ప్రమేయం, హామీలు అవసరమా? ప్రజల విశ్వాసాలు సంస్కృతిలో భాగమే. అశాస్త్రీయ, మూఢ నమ్మకాలను వారి ఇష్టానికే వదిలేయాలి కాని వాటికి సంస్కృతిలో చోటు కల్పించకూడదు. సంస్కృతి జాతి ఉన్నతీకరణకు తోడ్పడాలి కానీ మూఢనమ్మకాలను పెంచి పోషించకూడదు.

## జగన్‌పై తీవ్రంగా మండిపడిన హెూంమంత్రి వంగలపూడి అనిత

**మొదటిపేజీ తరువాయి** - రాజకీయం చేసేందుకు వైసీపీ నాయకులు వ్యవసాయాన్ని అడ్డుపెట్టుకుంటున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాలకు మేలు చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఉద్దేశపూర్వకంగా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యవసాయం అంటే ఎంతో ఇష్టమని, రీసర్వేలో రైతుల ఇబ్బందులు తొలగిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు సాంకేతికతను వినియోగించుకోవాలని, ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.

## హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్యలకు చెక్



**మొదటిపేజీ తరువాయి** - హైదరాబాద్ మహా నగరం ప్రపంచంలోని మహా నగరాల్లో ప్రస్తుతం 41వ స్థానంలో ఉంది. మెట్రో పాలిటన్ సిటీగా పేరుపొందింది. హైదరాబాద్ లో జనాభా నిత్యం పెరిగిపోతోంది. 2025 లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత జనాభా కోటీ 13 లక్షల 30 వేలుగా ఉండగా.. గతేడాదితో 2024 తో పోలిస్తే 2.43 శాతం పెరుగుదల కనిపించింది. ఇలా ఏటా దాదాపు 3 శాతం జనాభా పెరిగిపోతోంది. అటు జనాభాతో పాటు వాహనాలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అన్ని రకాల వాహనాల సంఖ్య 85 లక్షల 22 వేల 286 కు చేరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య పెరిగిపోతుంది. ట్రాఫిక్ కారణంగా నిత్యం ఉద్యోగాలు, ఉపాధి కోసం వెళ్లేవాళ్లు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యను నియంత్రిస్తూనే టూరిజాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా టూరిజం అధికారులు కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా మొదట నగరంలోని టూరిస్టు ప్రాంతాల్లో రోప్ వేలను ఏర్పాటు చేయాలని నిర్ణయానికి వచ్చారు. అలా ముందు గోల్కొండ నుంచి కుతుబ్ షాహి టూంబ్స్ వరకు.. తర్వాత ట్యాంక్ బండ్, మీరాలం ట్యాంక్ వద్ద రోప్ వే లను ఏర్పాటు చేయాలని టూరిజం డెవలప్?మెంట్ అధికారులు భావిస్తున్నారు. దీంతో నగరంలోని టూరిస్ట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలకు చెక్?పెట్టొచ్చని తేల్చారు. "కేంద్రం అదిరిపోయే శుభవార్త, తెలంగాణాకు మరో కొత్త గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే!" ఇక గాల్లోనే ప్రయాణించే ఈ రోప్ వేలో ఓ బాక్స్ ఉంటుంది. ఈ బాక్స్ లో ఒకే సారి నలుగురు లేదా ఆరుగులు ప్రయాణించడానికి అవకాశం ఉంటుంది. దీనివల్ల పర్యాటక ప్రాంతాల అభివృద్ధితో పాటు నగరంలో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఓవైపు ట్రాఫిక్ సమస్యలను నియంత్రిస్తూనే.. మరోవైపు టూరిస్టులను, విదేశీయులను ఆకర్శించవచ్చని భావిస్తున్నారు.

# రైతుల ఖాతాల్లోకి రూ.7000



**మొదటిపేజీ తరువాయి** - రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ ఒక్క విడతలోనే రాష్ట్రంలోని రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,343 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించిన చంద్రబాబు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ఈ పథకాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. "రైతుల కళ్లలో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలన్నదే నా కోరిక. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుండటం చెప్పలేని సంతృప్తినిస్తోంది," అని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి తెస్తామని, ఏ పంట వేస్తే లాభాలు వస్తాయో అధ్యయనం చేసి సూచనలు అందిస్తామని భరోసా ఇచ్చారు.రైతులకు ఇతర పథకాల ద్వారా కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీలను పెంచామని, ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని గుర్తుచేశారు. మహిళల కోసం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, దీపం పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. పథకం అమలులో రైతులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి కోసం

## మహిళలకు ఉచిత బస్సు పథకంపై ఆర్టీసీ సన్నద్ధత



**మొదటిపేజీ తరువాయి** - ఆర్టీసీ 371 స్కూల్ బస్సులు నడుపుతోంది. ఇవి ఆయా నగరాలు, పట్టణాలకు సమీపంలోని గ్రామాలకు ఉదయం వెళ్లి విద్యార్థులను బడులకు తీసుకొస్తాయి. మళ్లీ సాయంత్రం బడుల నుంచి ఊళ్లకు తీసుకెళ్తాయి. మిగిలిన సమయమంతా డిపోలోనే ఉంటాయి. ఇకపై మిగిలిన సమయంలో ఈ బస్సులను కూడా ఇతర రూట్లలో నడపనున్నారు.ప్రయాణికులతో సహనంగా వ్యవహరించండి: పథకం మొదలయ్యాక తొలి మూడు నెలలు అధిక రద్దీ ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎక్కువ మంది మహిళలు బస్సుల్లో ప్రయాణించేందుకు ఆసక్తి చూపిస్తారని, దీనివల్ల అన్ని బస్సుల్లో రద్దీ పెరగనుందని భావిస్తున్నారు. దీంతో డ్రైవర్లు, కండక్టర్లకు అధికారులు తగిన సూచనలు చేస్తున్నారు. రద్దీ సమయంలో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేసినా సహనంగా వ్యవహరించాలని పేర్కొంటున్నారు.మహిళలకు వేరుగా టికెట్లు: ఉచిత ప్రయాణం అమలు ఉన్న బస్సుల్లో మహిళలకు వేరుగా జీరో టికెట్లు ఇవ్వనున్నారు. మగవారికి సాధారణ టికెట్లు, మహిళలకు జీరో టికెట్లు ఇస్తారు. భర్త, భార్య ప్రయాణిస్తే భర్తకు ఛార్జీ ఉండే టికెట్, భార్యకు జీరో టికెట్ రెండూ వేర్వేరుగా జారీ చేస్తారు. జీరో టికెట్ల జారీపై కండక్టర్లకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుత టిమ్స్‌లలో కొత్తగా ఉమెన్ ఫ్రీ టికెట్ అనే ఆప్షన్ తీసుకొస్తున్నారు.మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం: ఉచిత బస్సు పథకంపై మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, అనిత, సంధ్యారాణితో కూడిన మంత్రివర్గ ఉప సంఘం ఈ నెల 4న సమావేశం కానుంది. ఆ తర్వాత 6న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ స్కీం గురించి నిర్ణయం తీసుకొని అధికారికంగా విధివిధానాలు ప్రకటించనున్నారు. ఈ పథకానికి 'స్త్రీశక్తి' అనే పేరు పెట్టారంటూ సామాజిక మాధ్యమాల్లో ఓ టికెట్ చక్కర్లు కొడుతోంది. అది డమ్మీ టికెట్ అని, పథకం పేరు ఇంకా ఖరారు కాలేదని అధికారులు చెబుతున్నారు.

## 140 కోట్ల మంది ప్రజల ఐక్యతే ఆపరేషన్ సిందూర్

**మొదటిపేజీ తరువాయి** - రుద్ర రూపం ధరిస్తాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారతదేశం కూడా అదే రుద్ర రూపాన్ని ప్రపంచానికి చూపింది. 140 కోట్ల మంది ప్రజల ఐక్యతే ఆపరేషన్ సిందూర్‌కు బలంగా మారింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో మనం అభివృద్ధి చేసిన స్వదేశీ క్షిపణులు, డ్రోన్లు, గగన రక్షణ వ్యవస్థలు ఎంత బలంగా ఉన్నాయో ప్రపంచం చూసింది. మన బ్రహ్మోస్ క్షిపణి వల్ల పాక్ ప్రజలు నిద్రపట్టక భయపడుతున్నారు' అని ప్రధాని మోదీ అన్నారు.

**'ఆపరేషన్ సిందూర్ పట్ల కాంగ్రెస్ గర్వపడటం లేదు'**

పాక్‌లోని ఉగ్ర స్థావరాలను భారత్? ధ్వంసం చేయగలగిందన్న విషయాన్ని కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని ప్రధాని మోదీ విమర్శించారు. 'ఆపరేషన్ సిందూర్ పట్ల గర్వపడటం లేదా పాక్‌లోని ఉగ్రస్థావరాలను నాశనం చేయడంలో భారత విజయం పట్ల గర్వించకపోతే ఏం చేస్తారు' అని ప్రధాని మోదీ అన్నారు. మన డ్రోన్లు, క్షిపణులు పాక్ స్థావరాలను ఎలా ధ్వంసం చేశాయో మీరు చూసే ఉంటారు. కొన్ని వైమానిక స్థావరాలు ఇంకా కోలుకోలేని స్థితిలో ఉన్నాయి. పాక్ బాధపడటం సహజమే, కానీ ఆశ్చర్యకరం ఏమిటంటే, కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ నేతలూ దీనిని తట్టుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ మన జవాన్ల ధైర్యాన్ని తక్కువచేసి, ఆపరేషన్ సిందూర్?ను తమాషా అని అభివర్ణించడం తగదు. సిందూర్ అనేది మా చెల్లెమ్మల పవిత్ర గుర్తు. దానిని ఎవరూ అపహాస్యం చేయలేరు" అని ప్రధాని మోదీ తెలిపారు.

**దేశీయ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి: మోదీ**

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అస్థిరత నెలకొందని ప్రధానినరేంద్ర మోదీ అన్నారు. అన్ని దేశాలు వారి స్వప్రయోజనాలపై దృష్టి సారించి ముందుకు వెళుతున్నాయని చెప్పారు. ఈ దిశలోనే పౌరులు కూడా దేశీయంగా ఉత్పత్తి చేసిన వస్తువులను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. 'ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల్లో అస్థిరత నెలకొంది. అన్ని దేశాలు వారి స్వప్రయోజనాలపై దృష్టి సారించాయి. కాబట్టి ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. దేశ ప్రజల విషయంలో మనకు ప్రత్యేక వ్యూహం ఉంది. ఈ విషయాన్ని మోదీ మాత్రమే కాదు దేశ ప్రజలంతా ప్రపంచానికి చాటిచెప్పాలి. దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలంటే రాజకీయ పార్టీలు, రాజకీయ నేతలు తమ స్వార్థాన్ని వీడి దేశ ప్రయోజనాల కోసం ప్రజల్లో ఐక్యతా భావనను కలిగించాలి. మనమంతా స్వదేశీ సంకల్పాన్ని తీసుకోవాలి. మనం ఏ వస్తువు కొనుగోలు చేసినా దాని తయారీ వెనుక భారతీయుల కష్టం ఉండాలి' ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## హిమాచల్‌లో జలవిలయం.. కూలిన డ్యామ్



**మొదటిపేజీ తరువాయి** - హిమాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి ప్రకోపించింది. కులు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తడంతో శుక్రవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అకస్మాత్తుగా సంభవించిన క్లౌడ్‌బరస్ట్ (కుండపోత వర్షం) కారణంగా మలానా నది ఉగ్రరూపం దాల్చింది. ఈ వరద ధాటికి మలానా హైడ్రోపవర్ ప్రాజెక్టుకు చెందిన కాఫర్‌డ్యామ్ పూర్తిగా కుప్పకూలిపోయింది. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.స్థానిక నివేదికల ప్రకారం, ఈ జలప్రళయంలో మలానా బ్యారేజ్ పూర్తిగా ధ్వంసమైంది. ఓ స్థానికుడు చిత్రీకరించిన వీడియోలో, డ్యామ్ శిథిలావస్థకు చేరిన దృశ్యాలు, లోయ అంతటా చెల్లాచెదురుగా పడి ఉన్న భారీ శిథిలాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆకస్మిక వరద ఉధృతికి కార్లు, వంతెనలు, ఇళ్లు కాగితపు పడవల్లా కొట్టుకుపోయాయి.ఈ విపత్తు కారణంగా సుమారు 30 మంది వరదల్లో చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. వీరిలో నలుగురైదుగురు కార్మికులు హైడ్రోపవర్ ప్రాజెక్టుకు చెందిన ఓ సొరంగంలో చిక్కుకున్నట్లు సమాచారం. మరో 20-25 మంది వరద ప్రభావిత ప్రాంతంలో బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయారు. నిరాశ్రయులైన వీరంతా పాడుబడిన భవనాల్లో తలదాచుకుంటున్నారని, వారికి ఆహారం, మంచి నీరు అందుబాటులో లేవని తెలిసింది.సమాచారం అందుకున్న వెంటనే జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్), పోలీసులు, స్థానిక సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. వరదల కారణంగా రహదారులు పూర్తిగా కొట్టుకుపోవడంతో సహాయక సిబ్బంది దట్టమైన అటవీ ప్రాంతాల గుండా నడుచుకుంటూ ఘటనా స్థలానికి చేరుకుంటున్నారు. పరిస్థితిని సమీక్షించేందుకు ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ఉన్నతస్థాయి అత్యవసర సమావేశం నిర్వహించారు.కులులో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం అధికారికంగా నమోదు కాలేదని, అయితే పలువురు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. నష్టం పూర్తిస్థాయిలో అంచనా వేయడానికి సమయం పడుతుందని అన్నారు. మరోవైపు, భారీ వర్షాలు కొనసాగుతున్నందున, మరిన్ని కొండచరియలు విరిగిపడే లేదా ఆకస్మిక వరదలు సంభవించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## మోదీని తప్పించాలని గతంలో వాజపేయి, ఇప్పుడు మోహన్ భాగవత్ ప్రయత్నించారు కానీ

**మొదటిపేజీ తరువాయి** -

150 సీట్లు దాటకుండా చూస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, జేడీఎస్, బీజేడీ, ఆర్జేడీ వంటి ఇతర పార్టీలన్నీ స్వాతంత్ర్యం తర్వాత పుట్టుకొచ్చాయని ఆయన వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉంటుందని, కానీ ఇతర పార్టీలు గెలిస్తే కుర్చీలో, ఓడిపోతే ఇంట్లో ఉంటాయని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దేశానికి ఏం చేసిందని కొందరు విమర్శిస్తున్నారని, కానీ 140 ఏళ్ల క్రితమే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం మొదలుపెట్టిందని ఆయన అన్నారు. భారత్ నుంచి ఉగ్రవాదులను తరిమికొట్టేందుకు ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని ఆయన అన్నారు. యూపీఏ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని త్యాగం చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాహుల్ గాంధీ తలుచుకుంటే 2009లోనే ప్రధానమంత్రి అయ్యేవారని ఆయన అన్నారు. బీజేపీ, సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించాయని, కానీ ఆయన రాజీపడలేదని ఆయన వ్యాఖ్యానించారు.

## మంత్రి కొండా సురేఖపై కేసు నమోదుకు నాంపల్లి కోర్టు ఆదేశం



**మొదటిపేజీ తరువాయి** - సాక్ష్యుల వాంగ్మూలాలు, డాక్యుమెంట్లు పరిశీలించిన తర్వాత, నిందితురాలు కొండా సురేఖపై ప్రాథమిక కేసు ఉన్నట్టుగా కోర్టు గుర్తించింది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్‌తో పాటు సమంత విడాకుల వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె. తారక రామారావుపై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు పోలీసులను ఆదేశించింది. కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాను బీఎన్?ఎస్? సెక్షన్ 356 కింద పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేసి, ఈ నెల 21వ తేదీలోపు నిందితురాలికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది.కొండా సురేఖ తరఫు న్యాయవాది వ్యక్తం చేసిన అభ్యంతరాలను కోర్టు తోసిపుచ్చింది. కేటీఆర్ చేసిన ఫిర్యాదు ఊహాగానాల ఆధారంగా ఉందని, సరైన సమాచారం లేదని, ఫిర్యాదు చేసిన పోలీస్ స్టేషన్ పరిధి తదితర అంశాలపై వారు లేవనెత్తిన అంశాలను కోర్టు తోసిపుచ్చింది. కొండా సురేఖ చేసిన ఆరోపణలు నిరాధారంగా ఉన్నాయని కేటీఆర్ తరఫు న్యాయవాది సిద్ధార్థ్ పోగుల చేసిన వాదనతో ఏకీభవించిన కోర్టు, నిందితురాలిపై కేసు నమోదు చేయవచ్చని తేల్చిచెప్పింది.

**ఈ అంశాలే కీలకం :**

ఫిర్యాదును స్వీకరించే అధికారం కోర్టుకు ఉందని, హైకోర్టు ఆదేశం (క్రిమినల్ పిటిషన్ నెం. 5670/2024) ప్రకారం చట్టపరంగా నిర్ణయం తీసుకోవచ్చని పేర్కొంది.సురేఖ చేసిన వ్యాఖ్యలు, అడ్డగోలుగా చేసిన ఆరోపణలు ఇంతకుముందే మీడియాలో వచ్చాయి అనడానికి ఎలాంటి ఆధారం లేదని, ఈ నిర్దిష్ట ప్రకటనలు, ఆమె స్వయంగా చేసినవిగా సూచిస్తున్నాయని కోర్టు నిర్ధారించింది.ఈ పెన్‌డ్రైవ్‌కు సెక్షన్ 65-బి సర్టిఫికేట్ అవసరమన్న వాదన ఈ దశలో అప్రస్తుతమని, విచారణ సమయంలో దానిని చట్టపరంగా పరిశీలిస్తామని కోర్టు తెలిపింది.ఒక పెన్‌డ్రైవ్‌కు సంబంధించిన సెక్షన్ 65-B సర్టిఫికేట్‌పై వాదనను కోర్టు 'సంబంధం లేనిదిగా' పరిగణించింది. ఎందుకంటే పెన్ డ్రైవ్‌లోని విషయాలను పరిశీలించే దశ ఇంకా రాలేదని, ఒకవేళ చట్టపరమైన నిబంధనల ప్రకారం ఉంటే, విచారణ సమయంలో ఆ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని తేల్చిచెప్పింది.ఈ పరిశీలనల ఆధారంగా, సెక్షన్ 222 r/w 223 బీఎన్ఎస్ఎస్ కింద సెక్షన్ 356 బీఎన్?ఎస్? ప్రకారం నేరాన్ని స్వీకరించి, దీనిని క్రిమినల్ కేసుగా నమోదు చేయాలని, నిందితురాలికి 21 ఆగస్టు 2025 నాటికి నోటీసు జారీ చేయాలని కోర్టు ఆదేశించింది.తమ ముందున్న ఫిర్యాదుతో పాటు ఒకటి నుంచి ఐదు (పీడబ్ల్యూ1 నుంచి పీడబ్ల్యూ5) వరకు సాక్ష్యులు ఇచ్చిన వాంగ్మూలాలు, ఇతర పత్రాలను సమగ్రంగా పరిశీలించినప్పుడు, నిందితురాలిపై బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 222 r/w 223 కింద, బీఎన్ఎస్ సెక్షన్ 356 ప్రకారం శిక్షార్హమైన నేరానికి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు కోర్టు గుర్తించింది. అందువల్ల, కోర్టు బీఎన్ఎస్ సెక్షన్ 356 ప్రకారం నేరాన్ని పరిగణనలోకి తీసుకుని కేసు నమోదుకు ఆదేశాలు జారీచేసింది.

## బాలాజీ గుట్ట ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ .





**తానూర్,ఆగస్టు 02: తెలంగాణ సేన న్యూస్.** : తానూర్:మండలంలోని బోర్గావ్ బాలాజీ గుట్ట ఆలయంలో శని - సోమవారం శ్రావణ మాస పూజ కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన పూజ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ పాల్గొని మహ హారతి కార్యక్రమంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బి. చంద్రకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నారాయణ రావు పటేల్ తో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు, శ్రావణ రెండోవ శనివారం సందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు,దింతో బాలాజీ గుట్ట ఆలయ పరిసరం భక్తుల సందడితో కీటకిట లాడింది,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చంద్రకాంత్ యాదవ్, తానూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హెచ్. పుండ్లిక్, మాజి కో అప్షన్ సభ్యుడు గోవింద్ రావు పటేల్,మండల నాయకులు,భక్తులు, గ్రామస్తులు,తదితరులు, పాల్గోన్నారు..


## బుద్ధ విహార్ టీం ఆధ్వర్యంలో నిధుల సేకరణ



**ముధోల్:ఆగస్టు 02:తెలంగాణ సేన న్యూస్** : ముధోల్:మండల కేంద్రమైన ముధోల్లో భైంసా బుద్ధ విహార్ టీం ఆధ్వర్యంలో శనివారం నిధులను సేకరించారు. ప్రతి ఆదివారం టేక్డి బుద్ధ విహార్ లో బుద్ధ వందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అదేవిధంగా బుద్ధ విహార్ ఆవరణలో ఉపాసకులు- ఉపాసికులు- చిన్నారుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. బాల్య దశ నుండే చిన్నారుల్లో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంపొందించడంతోపాటు బౌద్ధ ధర్మం సంస్కారాలని వివరించడం జరుగుతుందన్నారు. కుటుంబ సమేతంగా ఉపాసికులు వందన కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ప్రతి ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని దాతల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా మన్నారు.

## పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే చెల్లించాలి

### డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్.



**కొత్తగూడ తెలంగాణ సేన :** ఉపాధ్యాయ సంఘాల పోరాట పోరాట కమిటీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రకటించిన మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా నేడు కొత్తగూడ మండలంలోని వివిధ పాఠశా లల్లో యుఎస్పిసి కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను యూఎస్పిఎస్సి జిల్లా కమిటీ స్టీరింగ్ కమిటీ నాయకులు నెల్లుట్ల.భాస్కర్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 5వ తేదీ నాడు జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను చెల్లించాలని, ఐదు డిఏలను తక్షణమే విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను తప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ విష్ణువర్ధన్ రావు గారు ప్రధానోపాధ్యాయులు యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డి రమేష్ గారు డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుంటి. శ్రీనివాస్ గారు డిటిఎఫ్ మండలాధ్యక్షులు చాట్ల. పోట్టయ్య గారు ప్రధాన కార్యదర్శి వాసం .ప్రభాకర్ గారు గారు యుటిఎఫ్ అధ్యక్షులు పి. రామచందర్ గారు, టిపిటిఎఫ్ అధ్యక్షులు ఎం. నరసింహరావు గారు, డి .సుధాకర్, ఎన్ సుమన్, %ూ% .రమేష్, జుమ్మేలాల్, ఎం. రాజ్ కుమార్ ,ఏ. యాకయ్య, డి సరస్వతి, కే రాధిక, సిహెచ్. బేబి, బి .శ్రీలత, వి .మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ఆచార్యునికి సన్మానం



**ముధోల్:02ఆగస్టు(తెలంగాణ సేన న్యూస్) :** గత వారం రోజుల పాఠశాలలో ఇటాలీక్స్ వ్రాత, స్పోకెన్ ఇంగ్లీ ష్ లో శిక్షణ ఇచ్చిన భగవాన్ దాస్ ( రిటైర్డ్ ఆంగ్ల ఉపాధ్యా యులు) ను పాఠశాల యాజ మాన్యం శనివారం ఘనంగా సన్మానించారు. మండల కేం ద్రమైన ముధోల్ లోని శ్రీ సర స్వతి శిశు మందిర్ ఉన్నత పా ఠశాల ఆంగ్లం పై విద్యార్థులకు, ఆచార్యులకు మెలుకువలు, త దితర సలహాలు సూచనలను అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల సమితి కార్యదర్శి ధ ర్మపురి సుదర్శన్, ప్రధానా చా ర్యులు సారథి రాజులు ఘనం గా శాలువాతో సన్మానించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతి లో ఆంగ్లంపై తరగతులను ని ర్వహించడంతో పాఠశాల య జమాన్యం ప్రత్యేక కృతజ్ఞత లను తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల కార్యదర్శి వేదపాఠక్ శ్రీకాంత్, అకాడమిక్ ఇంచార్జి స్వప్న శర్మ, ఆచార్య లు విద్యార్థులు పాల్గొన్నారు

## గోనెల కొమ్మాలు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట పట్టణంలోని ద్వారకపేటలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మరియు పాత్ ఫైండర్ హైస్కూల్ అధినేత గోనెల బిక్షపతి ముదిరాజ్ తండ్రి గోనెల కొమ్మాలు ముదిరాజ్ గత మూడు రోజుల క్రితం గుండె పోటు తో మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కొమ్మాలు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కడాయి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, మద్దెల కొమురయ్య యాదవ్ లు పాల్గొన్నారు.

## మిత్రునికి ఆర్థిక సహాయం చేసిన పదవ తరగతి మిత్రులు



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 02:** హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన బండమీది కుమార స్వామి రోజు వారి కూలిగా సుతారి పనిచేసుకునేవాడు గత మూడు నెలల క్రితం పని చేస్తుండగానే స్పృహ తప్పి పడ్డాడు అతనిని హనుమకొండ హాస్పటల్ కి తీసుకెళ్లారు అక్కడి డాక్టర్లు చూసి బ్రెయిన్ లో రక్తం బ్లీడింగ్ అవుతుంది వెంటనే హైదరాబాద్ కి తీసుకెళ్లాలని అన్నారు అక్కడి నుండి హైదరాబాద్ లో ప్రైవేట్ హాస్పిటల్ లో జాయిన్ చేశారు అక్కడ దాదాపు పది లక్షల రూపాయల వరకు ఖర్చు అయింది ఇంకా ఇతను పూర్తిగా కోలుకోలేదు ఇది చూసి చలించిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు 2001బ్యాచ్ మిత్రులు బండామీది కుమారస్వామి కీ 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

# కొత్తగూడలో మంత్రి సీతక్క పర్యటన విజయవంతం

**కొత్తగూడ తెలంగాణ సేన :** స్థానిక ఎంపీడీవో కార్యాలయం రైతు వేదికలో రేషన్ కార్డు లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆహార భద్రత నూతన రేషన్ కార్డులు 649 కుటుంబ సభ్యుల సంఖ్య 1143 గత రేషన్ కార్డులో నూతనంగా కుటుంబ సభ్యుల సంఖ్యలో నమోదైన సభ్యుల సంఖ్య 1267 అందజేశారు . గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన దాఖలు లేవు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాగానే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేసి సంక్షేమ పథకాల్లో భాగంగా అందరికీ అవకాశం కల్పించాలనే సంకల్పంతో నూతన రేషన్ కార్డులు అందించారు. తధానంతరం రైతు వేదిక ఎంపీడీవో కార్యాలయం నందు మొక్కలు నాటారు.. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు ప్రతి ఒక్కరం ప్రకృతికి సహకరించాలి ప్రకృతి పచ్చగా ఉన్నప్పుడే మనకు వ్యవసాయ రంగంకు జీవనోపాధికి వర్షాలు పడాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి అన్నారు. మొండ్రాయి గూడెం లో నూతన అంగన్వాడి భవనం ప్రారంభోత్సవం చేశారు అంగన్వాడి



భవనం పై చిత్రకళ పెయింటింగ్ చూసి అబ్బురపడ్డారు చిన్నారులతో సరదాగా గడిపారు. ప్రతి ఒక్కరూ పాఠశాలకు వచ్చి ఉన్నత చదువులు చదవాలని అన్నారు. ఓటాయి నుండి కొత్తగూడ వెళ్లే ప్రధాన రహదారి ఓటాయి క్రాసు వద్ద రూ.. మూడు కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశారు .నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ తో సకాలంలో బస్సులు నడవాలని బస్సు సౌకర్యం



కల్పించాలని ఫోన్లో మాట్లాడారు. ఓటాయి లో ఇటీవల ఐటీడీఏ ద్వారా సాంక్షన్ అయినటువంటి సిసి రోడ్లను ప్రారంభోత్సవం చేశారు. ఓటాయి లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి మాటల అంతరార్థం...జర్నలిజంపై ఆత్మవిమర్శకు సమయం ఆసన్నమైందా?

**నిర్మల్: ఆగస్టు 2 : తెలంగాణ సేన న్యూస్.** : ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిజం నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. సాంప్రదాయిక పత్రికా రంగం నుండి డిజిటల్, సోషల్ మీడియా వైపు మారుతున్న ఈ తరుణంలో నైతిక విలువలపైన, వృత్తి ధర్మాలపైన చర్చ అనివార్యంగా పెరిగింది. ఇటీవల ఒక ప్రముఖ పత్రిక వార్షికోత్సవంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత ఆజ్యం పోశాయి. 'ఓ నామాలు రాని వాడు కూడా సీనియర్ జర్నలిస్టేనా?', 'యూట్యూబ్ ఛానెల్ నడిపే వారంతా జర్నలిస్టులేనా?' వంటి ఆయన ప్రశ్నలు జర్నలిజం వర్గాలను ఆలోచింపజేశాయి. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న లోతైన అంతరార్థం, ఆధునిక జర్నలిజం ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్ కార్యాచరణ గురించి ఈ వ్యాసంలో విశ్లేషిద్దాం.

**ముఖ్యమంత్రి వ్యాఖ్యల వెనుక ఉన్న ఆందోళన....**

ముఖ్యమంత్రి మాటలను కేవలం ఒక రాజకీయ విమర్శగా చూడకుండా, నేటి మీడియా రంగంలోని వాస్తవాలను అవి ప్రతిబింబిస్తున్నాయని మనం గుర్తించాలి. ఆయన వ్యాఖ్యలు మూడు ప్రధాన అంశాలను సూచిస్తున్నాయి. మొదటిది, సీనియర్ జర్నలిస్టుల కృషికి గుర్తింపు లేకపోవడం. ఎన్నో ఏళ్లుగా నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసిన సీనియర్లకు ఇప్పుడు తగిన గౌరవం లభించడం లేదనేది ఆయన మాటల్లోని ఒక కోణం. సంప్రదాయ మీడియా ప్లాట్‌ఫామ్‌లు బలహీనపడటంతో వారి అనుభవం, జ్ఞానం తక్కువగా అంచనా వేయబడుతోంది. కొత్తతరం డిజిటల్ మీడియాలో పనిచేసే అనుభవం లేని వారికి కూడా ఎక్కువ ప్రాధాన్యత లభిస్తోంది. ఇది మనోవేదన కలిగించే విషయం. రెండవది, ప్రామాణికత లేని జర్నలిజంపై ఆయనకున్న అసంతృప్తి. జర్నలిజం అనేది నిష్పాక్షికత, వాస్తవాల నిర్ధారణపై ఆధారపడి ఉంటుంది. కానీ ఇప్పుడు సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్స్ రాకతో ఈ నియమాలు కనుమరుగవుతున్నాయి. సరైన శిక్షణ, నైతిక విలువలు లేనివారు కూడా తమను తాము జర్నలిస్టులుగా ప్రకటించుకుని, సంచలనాల కోసం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి 'యూట్యూబ్ పెట్టుకున్న వారంతా జర్నలిస్టులేనా?' అనే వ్యాఖ్య ద్వారా ఈ ప్రమాదకరమైన ధోరణిని ఎత్తిచూపారు. మూడవది, జర్నలిజం వృత్తి ధర్మాలు, బాధ్యతలు. జర్నలిజం అంటే కేవలం రాజకీయ నాయకులను పొగడడం కాదు. అది సమాజంలోని అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడం, ప్రభుత్వాల పనితీరును ప్రశ్నించడం వంటి బాధ్యతలను కలిగి ఉంటుంది. ఈ బాధ్యతలను విస్మరించి, కేవలం సోషల్ మీడియాలో ఏదో ఒక పేజీని నడపడమే జర్నలిజం అని భావించడం సరైనది కాదని ఆయన మాటలు స్పష్టం చేశాయి.



**రాజకీయాల అగ్నిపరీక్షలో జర్నలిజం.. పడిపోతున్న విలువలు, నిలిచిపోతున్న నిబద్ధత......**

నేటి జర్నలిజం విలువలు క్షీణించడానికి ప్రధాన కారణాలలో రాజకీయ ఒత్తిడి, ప్రలోభాలు ముఖ్యమైనవి. మీడియాను ప్రజాస్వామ్యానికి కవచంగా నిలబెట్టాల్సిన పాత్రికేయులు, రాజకీయ పార్టీల వైపు మొగ్గుచూపడం ఆందోళన కలిగించే విషయం. ఒకప్పుడు ప్రజా సమస్యలను నిర్భయంగా ప్రశ్నించిన కలం ఇప్పుడు పాలకుల ప్రశంసలకు మాత్రమే పరిమితమవుతోంది. దీనికి కారణం జర్నలిస్టుల వృత్తిగత హక్కులను, స్వేచ్ఛను కాలరాస్తున్న రాజకీయ పార్టీల వైఖరి. తమకు అనుకూలంగా వార్తలు రాయకపోతే బెదిరింపులు, ఆర్థికంగా దెబ్బతీయడం, న్యాయపరమైన చిక్కుల్లో ఇరికించడం వంటి వ్యూహాలను రాజకీయ నాయకులు అనుసరిస్తున్నారు. దీని వల్ల నిజాయితీగా, నిష్పక్షపాతంగా పనిచేసే జర్నలిస్టులు భయం, ఆందోళనతో తమ గొంతును తగ్గించుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో, జర్నలిజంపై ప్రజల విశ్వాసం తగ్గడానికి కూడా ఇది కారణమవుతోంది. మీడియా వ్యవస్థను తమ నియంత్రణలో ఉంచుకోవాలని ఆరాటపడే రాజకీయ పార్టీల వ్యూహాల వల్ల, జర్నలిజం దాని అసలు లక్ష్యాన్ని కోల్పోయి, కేవలం ఒక ప్రచార సాధనంగా మారిపోతున్నది. ఈ దుస్థితి నుంచి బయటపడాలంటే, జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని మరోసారి గుర్తు చేసుకొని, ప్రజల పక్షాన నిలబడాలి. అదే సమయంలో, ప్రభుత్వం మీడియా స్వేచ్ఛను కాపాడే చట్టాలు, నిబంధనలను కఠినంగా అమలు చేయాలి. అప్పుడే పడిపోతున్న జర్నలిజం విలువలను కాపాడగలం.

**ఆధునిక జర్నలిజం ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కారాలు.....**

ముఖ్యమంత్రి వ్యాఖ్యలు జర్నలిజం ఎదుర్కొంటున్న సవాళ్లను లోతుగా పరిశీలించేలా చేశాయి. రాజకీయ ఒత్తిళ్లు, పత్రికా స్వేచ్ఛ అనేది ఇందులో ఒక ముఖ్యమైన అంశం. 'జర్నలిజమ్‌ని పక్షులం చేయడమే ముఖ్యమంత్రి తక్షణ చర్యలా?' అనే ప్రశ్నలో ఒక తీవ్రమైన ఆందోళన ఉంది. ప్రభుత్వాలు తమకు అనుకూలంగా మీడియాను మార్చుకోవాలని చూస్తున్నాయనే విమర్శ ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. జర్నలిజం స్వతంత్రంగా పనిచేసినప్పుడే ప్రజలకు నిజమైన సమాచారం లభిస్తుంది. అలాగే, డిజిటల్ మీడియా రాకతో సంప్రదాయ పత్రికలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. ప్రకటనల ఆదాయం తగ్గిపోవడం, ఉద్యోగాలు కోల్పోవడం వంటివి సీనియర్ జర్నలిస్టుల అగౌరవానికి కూడా కారణమవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి మీడియా సంస్థలు కొత్త వ్యాపార నమూనాలను అనుసరించాలి. నైతిక విలువలు, నిబద్ధత లేకపోవడం మరో ప్రధాన సమస్య. సోషల్ మీడియాలో వ్యూస్ కోసం జర్నలిజం నైతిక విలువలను పక్కన పెడుతున్నారు. తప్పుడు సమాచారాన్ని, సంచలన వార్తలను ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో మీడియాపై నమ్మకం సన్నగిల్లుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి జర్నలిస్టులకు వృత్తిపరమైన శిక్షణ, నైతిక విలువలపై అవగాహన కల్పించాలి. చివరిగా, ప్రజల్లో అవగాహన పెంచడం ముఖ్యం. ఏది నిజమైన వార్త, ఏది తప్పుడు వార్త అని ప్రజలు తెలుసుకునేలా వారికి మీడియా అక్షరాస్యతను పెంచాలి. తప్పుడు సమాచారాన్ని గుర్తించే పద్ధతులు, విశ్వసనీయమైన వార్తా సంస్థలను ఎంచుకునే మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు జర్నలిజంపై ఒక ఆరోగ్యకరమైన, కఠినమైన చర్చకు నాంది పలికాయి. ఇది కేవలం రాజకీయ విమర్శగా చూడకుండా, జర్నలిజం రంగంలో ఉన్న లోపాలను సరిదిద్దుకోవడానికి ఒక అవకాశంగా భావించాలి. ప్రభుత్వం, జర్నలిస్టులు, మీడియా సంస్థలు అందరూ కలిసి పనిచేసి, జర్నలిజం యొక్క గౌరవాన్ని, విలువలను కాపాడాల్సిన అవసరం ఉంది. ప్రామాణికత, నిబద్ధత, నిష్పాక్షికతతో వార్తలను అందించేవారికి గుర్తింపు, గౌరవం లభించేలా చూడాలి. జర్నలిజం అనేది ప్రజాస్వామ్యానికి ఒక పటిష్టమైన స్తంభంగా నిలవాలంటే, ఈ ఆత్మవిమర్శ చాలా అవసరం.




**వెంక గారి భూమయ్య**
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ 9848559863

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

- ఉచిత ఆన్లైన్ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- వేములవాడ మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో అన్ అకాడమీ ఆన్ లైన్ తరగతులను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**వేములవాడ,ఆగస్టు 02 (తెలంగాణ సేన) :** ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందజేస్తున్నమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారం.మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల కళాశాల నందు అనకాడమీ ఆన్లైన్ డిజిటల్ ఎడ్యుకేషన్ ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ముందు చూపుతో విద్యాశాఖను తన వద్ద ఉంచుకొని బడుగు బలహీన వర్గాల పిల్లలందరికీ కూడా మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో అనేక వినూత్న కార్యక్రమాలతో నూతన ఒరవడితో ముందుకు వెళుతున్నారు.దీనిలో భాగంగా మన జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించి మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారంతో జిల్లాలోని అన్ని పాఠశాలలకు విస్తరించడం మంచి శుభ పరిణామం అని పేర్కొన్నారు.దీనిలో భాగంగా ఐఐటి ఫౌండేషన్, నీట్ మెడిసిన్, ఐఐటి జేఈఈ






సంబంధించిన ఆన్లైన్ శిక్షణ తరగతుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసి వాటిని ప్రారంభించి వాటి యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని అటువంటి ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్కిల్ యూనివర్సిటీ లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. ప్రతిరోజు ఈ పాఠ్యాంశాలని విద్యార్థిని విద్యార్థులకు చేరేలాగా ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని సూచించడం జరిగింది. దేశంలోని ప్రతిష్టాత్మక సంస్థలైన ఐఐటీలు ఐఏఎంలు ఎయిమ్స్ లాంటి సంస్థలలో పనిచేస్తున్న సిబ్బంది ఆ సంస్థలలో ఎంపికైన విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ శిక్షణను కొనసాగిస్తారని చెప్పారు. తద్వారా బడుగు బలహీనవర్గాలకు చెందిన పిల్లలకు కూడా అత్యంత నాణ్యమైన విద్య అందించే అవకాశం లభిస్తుందని తెలియజేశారు.మనం అందించే బోధనతో పాటు అదనంగా ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ఆన్లైన్ ద్వారా విద్యను కూడా అందించినట్లయితే భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగిందన్నారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన విద్యావేత్తలు శిక్షకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క విలువైన సూచనలను బోధనను అందిస్తారని తెలిపారు. విద్యార్థులు సైతం క్రమశిక్షణతో ఇప్పటినుండే ముందు చూపుతో వ్యవహరించాలని మంచి ఫలితాలు అందుకోవడానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. సందర్భంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు సూచించారు.

# పాత్రికేయులపై రేవంత్ రెడ్డి వైఖరిని ఖండిస్తున్నాం

- తెలంగాణలో దీనావస్థలో విద్య
- బడ్జెట్లో ఏడు శాతం కేటాయింపులపై మండిపాటు
- విద్య మార్పుపై ట్యూషన్ కి కేజ్రీవాల్ వద్దకు రావాలనీ సీఎం రేవంత్ రెడ్డి కి హితవు

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ అధ్యక్షులు, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ దగ్గరికి ట్యూషన్ కి రావాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్, అడ్వకేట్, ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ స్పోక్స్ పర్సన్ ప్రియాంక కక్కర్ హితవు పలికారు. శనివారం హైదరాబాదులోనీ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మరియు తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ ప్రియాంక



కక్కర్ మాట్లాడారు. తెలంగాణలో ఆర్ఎస్ఎస్, బిజెపి ఐడియాలజీ లతో ప్రభుత్వం నడుస్తుంది, రేవంత్ రెడ్డికి ప్రభుత్వం నడపడం చేత కావడం లేదనీ విమర్శించారు. తెలంగాణ లో ప్రభుత్వ పాఠశాలలు చాలా దీనస్థితిలో ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలలో కనీస సౌకర్యాలు లేవు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అందరూ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వారే వారికి నాణ్యమైన భోజనం కూడా అందించలేని దీన స్థితిలో ప్రభుత్వం ఉందని వివరించారు. తెలంగాణలో విద్యా రంగానికి ఏడు శాతం బడ్జెట్ కేటాయించడంతో.. ప్రభుత్వ పాఠశాలల ను రేవంత్ ప్రభుత్వం ఏ విధంగా పట్టించుకుంటుందో తెలుస్తుందన్నారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ విద్యకు 25 శాతం బడ్జెట్ కేటాయించి అరవింద్ కేజ్రీవాల్ నాణ్యమైన విద్యను అందించారు. సింగపూర్ లాంటి దేశాలలో కూడా అరవింద్ కేజ్రీవాల్ ప్రవేశపెట్టిన విద్యా విధానంను అక్కడి దేశాలు మెచ్చుకున్నాయి. ఢిల్లీ నుండి ఉపాధ్యాయులను అక్కడికి పంపించి మరింత పరిజ్ఞానం సంపాదించుకొని వచ్చి ఇక్కడి విద్యార్థులకు విద్యను బోధించారని పేర్కొన్నారు. న్యూయార్క్ టైమ్స్ కవర్ పేజీలో కూడా ఢిల్లీ విద్యా విధానం గురించి చర్చించడం అంటే మామూలు విషయం కాదు. అందుకే రేవంత్ రెడ్డి గారిని అరవింద్ కేజ్రీవాల్ దగ్గరికి వచ్చి ట్యూషన్ చెప్పించుకోవాలని ఆహ్వానిస్తున్నాం. విద్యాశాఖ మంత్రి లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని , తెలంగాణలో గురుకుల పాఠశాలలో కూడా ఇప్పటివరకు 48 మంది విద్యార్థులు చనిపోయారు అంటే ప్రభుత్వ పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. పాత్రికేయ మిత్రులందరికీ విజ్ఞప్తి రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వం పట్ల నిజమైన వార్తలు ప్రజలకు చేరేంతవరకు మీరు కృషి చేయాలని కోరారు. నిన్న రేవంత్ రెడ్డి విలేకరులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. లి ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉండి విలేకరులను బట్టలూడదీసి కొడతా అనడం సరైంది కాదనీ, ఈరోజు ముఖ్యమంత్రి అయ్యిండు అంటే జర్నలిస్టులు పెట్టిన భిక్షే అని రేవంత్ రెడ్డి గారు గుర్తుంచుకోవాలని సూచించారు.

# ఘనంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు జన్మదిన వేడుకలు



**తెలంగాణసేన, సిద్దిపేట జిల్లా** గజ్వేల్ పట్టణ కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు జన్మదినం సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో మొనగారి రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నర్సారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న మొనగారి రాజుకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కప్పు భాస్కర్,జంగం రమేష్,సురేష్, అస్గర్, ప్రేమ్ కుమార్, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కు సన్మానం



**భైంసా:ఆగస్టు 02:తెలంగాణ సేన న్యూస్. :** భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ గడపాలే ఆకాశ్ ను ముధోల్ గ్రామస్తులు శాలువతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మతిన్, బీసీ సంఘం మాజీ అధ్యక్షులు గుంజలోల్ల నారాయణ, మాజీ కోశాధికారి మేత్రి సాయినాథ్, అంబులెన్స్ డ్రైవర్ గడ్డం సుభాష్, స్థానికులు లక్ష్మన్న, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ రోంటాల బాబు గారికి ఘన నివాళి..



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది ఆగష్టు** 02::హుజరాబాద్ పట్టణంలోని 29 వ వార్డు గాంధీనగర్ కు చెందిన తొలి తరం ఎమ్మార్పీఎస్ నాయకుడు మాజీ అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ మరియు మాజీ వార్డ్ మెంబర్ రోంటాల బాబు గారు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్నటి రోజున మరణించడంతో విషయాన్ని తెలుసుకున్న హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు ,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్ర రవీందర్, సొల్లు సునీత మొలుగు రాధ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి పార్థీవదేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబాన్ని ఓదార్చారు.

# బిసి బిల్లు ప్రవేశపెట్టాలని 72 గంటల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రిలే దీక్షను విజయవంతం చేయాలి

## యూనిటెడ్ ఫూలే ఫ్రంట్,గోరిగే నర్సింహ కురుమ గందసిరి వేణు



**మహుబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన ఆగష్టు 2:** మహుబుబాబాద్ జిల్లా తెలంగాణ జాగృతి నాయకులు గందసిరి వేణు అధ్యక్షున జరిగిన బిసి బిల్లు 42శాతం ప్రవేశపెట్టాలని ఆమోదం తెలపాలని డిమాండ్ తో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంద్ర పార్క్ వేదికగా 72 గంటల రిలే నిరాహార,దీక్ష,ను,విజయవంతం చేయాలని సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా,యూనిటెడ్ ఫూలే.ఫ్రంట్ ,రాష్ట్ర,కో,కన్వీనర్ గోరిగే నర్సింహ కురమ, హాజరై మాట్లాడుతూ ఆగష్టు 4.5 6.7 జరుగు 72గంటల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంద్ర పార్క్ వేదికగా జరుగుతున్న నిరహార దీక్షను విజయవంతం చేయాలని రాష్ట్ర లో కాంగ్రెస్ సెంటర్లో బిజేపీ,రాజాకియలు,చేస్తున్నారు బిసి బిల్లు 42శాతం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు, బిసి బిల్లు ప్రవేశపెట్టన యెడల, రాష్ట్ర ప్రభుత్వం పై కేంద్ర ప్రభుత్వం పై మరో ఉద్యమానికి సిద్ధం, అవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో, సంగెం, హర్షిత్,గోపు. సదనంద్.సతిష్. వెంటే. శ్రీనువాస్, కరికే,కర్ణకర్, గిరగాని శ్యామ్ గౌడ్,ధర్మరపు పవణ్,పెర్ల గణేష్, ములకల నరేష్, రాజేష్, వేణు, ప్రసాద్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వండి

## మంత్రిని కోరిన మహిళ



**కొత్తగూడ తెలంగాణ సేన. :** మహబాబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం ఓటాయి లో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కు వినతి పత్రం అందజేసిన మహిళ ధనుసరి జ్యోతి సమ్మక్క సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క... అర్హులను గుర్తించి సకాలంలో నూతన ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు

# ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టులు

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

## జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## టి జె యు గజ్వేల్ నియోజక వర్గం అధ్యక్షుడు గుడాల చంద్ర శేఖర్ కు సన్మానం



తెలంగాణసేన : తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షునిగా గుడాల చంద్రశేఖర్ గుప్తా ఇటీవల నియామకం అయ్యారు శనివారం గజ్వేల్ లో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా ఈ సందర్భంగా గుడాల చంద్ర శేఖర్ ను అభినందించి శాలువాతో సత్కరించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మేలు కలిగే విధంగా వార్తా కథనాలు రాస్తూ మంచి గుర్తింపు పొందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు అభినందనీయులు అని, రాబోయే కాలంలో ప్రజా సమస్యలను మరింత వెలికి తీసి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి సూచనలు చేయాలని కోరుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ప్రజల వద్దకు చేర్చి ప్రజలకు న్యాయం జరిగేలాగా జర్నలిస్టులు పనిచేయాలని కోరారు. పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల మన్ననలు పొందేలాగా పాలన సాగిస్తున్నారని, కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వమని, ప్రజల ప్రేమను వమ్ము చేయబోదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల తో పేదోడి గూడు కల నిజం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్లు ఇచ్చిన ఘనత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కిందని, మరే ఇతర ముఖ్యమంత్రులు జర్నలిస్టుల అభ్యున్నతి కోసం పాటుపడలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్ లు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు మొబైల్స్ దొంగను చేధించిన పోలీసులు

మొబైల్ ఫోన్స్ దొంగిలించి వారి ఫోన్ పే,గూగుల్ పే యూపీఐ పిన్ మార్చి డబ్బులు డ్రా చేసి మోసాలు

- డ్రా చేసిన డబ్బులతో ఆన్లైన్ గేమ్ లలో పెట్టుబడి పెడుతు జల్సాలకు పాల్పడుతూన్న వ్యక్తి అరెస్ట్

- సుమారుగా 5 లక్షల రూపాయల మోసం

- విజయవాడలో పట్టుకున్న జిల్లా సైబర్ క్రైమ్ టీమ్

- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్



**రాజన్న సిరిసిల్ల,ఆగస్టు 02 (తెలంగాణ సేన) :** వెస్ట్ బెంగాల్ కు చెందిన హరి బర్మన్ అనే వ్యక్తి ఇంటర్ వరకు చదువుకొని దురాలవాట్లకు అలవాటు పడి ట్రైన్ లో వెస్ట్ బెంగాల్ నుంచి వచ్చి గుంతకల్ మరియు గూటి ఏరియాలో మొబైల్స్ దొంగిలించి అట్టి మొబైల్స్ పాస్వర్డ్ మార్చి మొబైల్ ఫోన్ లో గల ఆధార్ కార్డ్ పాన్ కార్డ్ ల సహాయంతో ఫోన్ పే గూగుల్ పేలా పాస్వర్డ్ రీసెట్ చేసి డబ్బులు వేరే అకౌంట్ కి పంపించుకోని జల్సాలకు వినియెగిం చుకునేవాడు. అందులో భాగంగా రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన సిరికొండ శ్రీనివాస్ అనే వ్యక్తి తేదీ 12-03-2025 రోజున తిరుపతి కి రైలులో వెళుతున్న క్రమంలో తెల్లవారుజామున 5 గంటలకు లేచి చూసేసరికి అతని భార్య ఫోన్ ఎవరో గుర్తుతెలియని వ్యక్తి దొంగలించి ఆ ఫోన్లో ఉన్న ఫోన్ పే ద్వారా పలు దాఫాలుగా తన అకౌంట్లోకి డబ్బులను ఫోన్ పే ద్వారా ఐదు లక్షల 12 వేల రూపాయలు ట్రాన్సక్షన్ జరుగగా శ్రీనివాస్ అనే వ్యక్తి అట్టి బ్యాంకు స్టేట్మెంట్ ద్వారా రుద్రంగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్.ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి విచారణలో భాగంగా చందుర్తి సీ.ఐ వెంకటేశ్వర్లు జిల్లా సైబర్ క్రైమ్ ఆర్.ఎస్.ఐ జునైద్ కానిస్టేబుల్ కిట్టు,మహేష్,గంగి రెడ్డి,రాజు ఆధ్వర్యంలో స్పెషల్ టీం ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా నింధితుడు హరిని విజయవాడలో అరెస్ట్ చేసి శనివారం రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.నిందుతుణ్ణి చాకచక్యంగా పట్టుకోవడంలో కృషి చేసిన చందుర్తి సీ.ఐ వెంకటేశ్వర్లు, సైబర్ ఆర్.ఎస్.ఐ జునైద్, కానిస్టేబుళ్ళు కిట్టు,రాజు,గంగిరెడ్డి, మహేష్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆయిల్ పామ్ పంట సాగుకు పటిష్ట చర్యలు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఈ ఏడాది సాగు లక్ష్యం రెండు వేల ఎకరాలు
- సబ్సిడీ పై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, రైతులకు నాలుగు ఏండ్ల పాటు ప్రోత్సాహకం అందజేత
- ఐడీఓసీలో వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏవో, ఏఈఓలకు అవగాహన సమావేశం









**రాజన్న సిరిసిల్ల,ఆగస్టు 02 (తెలంగాణ సేన) :** జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు పటిష్ట చర్యలు తీసుకుని పక్కా ప్రణాళిక ప్రకారం లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 2025- 26లో ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు అవగాహన సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సమావేశాన్ని ఏవో, ఏఈఓలకు శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆయిల్ పామ్ మొక్కలు సరఫరా చేసేందుకు ప్రీ యూనిక్యూ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కేటాయించిందని తెలిపారు. ఆయిల్ పామ్ నర్సరీని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాల వద్ద రెండు ఎకరాల్లో ఏడాది వయసు ఉన్న మొక్కలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. నీటి పారుదల సౌకర్యం ఉన్న రైతులకు మొక్కలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలాల వారిగా ఎంత టార్గెట్ ఇచ్చారు? ఎంత పూర్తి చేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీ ఎక్కడ ఉంది? దానిలో ఎన్ని మొక్కలు? ఏ విత్తనం వాడుతున్నారని మొక్కలు సరఫరా చేసే కంపెనీ బాధ్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఆయిల్ పామ్ సాగు కోసం డ్రిప్ ఇరిగేషన్ అందుబాటులో ఉందని వెల్లడించారు.జనరల్ కేటగిరీ రైతులకు 80 శాతం, సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తామని తెలిపారు.జిల్లాలో 772 మంది రైతులు 2280 ఎకరాల్లో సాగు చేస్తున్నారని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం మరో రెండు వేల ఎకరాలు లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టర్ వెల్లడించారు. రెండు శాఖల అధికారులు సమన్వయంతో ఆయిల్ పామ్ సాగుతో కలిగే ప్రయోజనాలు వివరించాలని తెలిపారు. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారని వివరించారు. అధికారులు నిర్ణయించిన లక్ష్యం తప్పకుండా పూర్తి చేయాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న రైతులు తమ పరిధిలోని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.ప్రతి వారం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని, నిర్ణయించిన లక్ష్యం ఎంత వరకు పూర్తి చేశారో ఆరా తీయాలని అధికారులను. అసైన్డ్ భూముల సాగు చేస్తున్న రైతుల పై దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు పెంచేలా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డి డి శేఖర్, జిల్లా ఉద్యానవనఅధికారి లత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల యాదలో సామాజిక చైతన్య యాత్ర

## ప్రారంభించిన కేజీ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 02,(తెలంగాణ సేన న్యూస్) :** అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర ఈనెల రెండున బొల్లగాని పుల్లయ్య 37వ వర్ధంతి రోజున ప్రారంభమై సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు 18 వ తారీఖున ముగిస్తుందని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం డోర్నకల్ మండలం గొల్ల చర్ల గ్రామంలో బోల్లగాని పుల్లయ్య వర్ధంతిని కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరై అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రను ప్రారంభించి మాట్లాడారు. ధర్మ బిక్షం, తోట్ల మలుసూరు, దేశిని చిన్న మల్లయ్య, బైరు మల్లయ్య, మహబూబాబాద్ జిల్లాలో గండి ఐలయ్య, పేరుమల్ల జగన్నాథం, బోల్లగాని పుల్లయ్య, మంద రాములు, బోయినపల్లి చిన్న గోపులు వారి యాదిలో సామాజిక చైతన్య యాత్ర డోర్నకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఆటో, బైక్ లతో ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమ గాని వెంకన్న, గౌని వెంకన్న, జిల్లా నాయకులు గంధసిరిశ్రీనివాస్, గుదే వెంకన్న, రెడ్డి మల్ల శ్రీనివాస్, డోర్నకల్ మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె నాగేశ్వరరావు, మేకపోతుల అంజయ్య, కర్ణ, లక్ష్మీనారాయణ,చిలుకోడు అధ్యక్ష కార్యదర్శులు, వెన్నారం సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, సొసైటీ నాయకులు అమ్మపాలెం సొసైటీ అధ్యక్షులు, సొసైటీ నాయకులు, గొల్లచెర్ల సొసైటీ అధ్యక్షులు కల్లెపు వెంకన్న, సొసైటీ నాయకులు బొంపల్లి శ్రీనివాస్, మోటాపోతుల ఓదేశ, సురభి, చంద్రయ్య, మేకపోతుల వెంకన్న, మంద నాగయ్య, మంద శ్రీనివాస్, సంఘం నాయకులు నరి గే ఓదేశ, కొడవండ్ల సైదులు, పెంటిక వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ సామాజిక వర్గం కృతజ్ఞతలు తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు



**తెలంగాణ సేన న్యూస్ /హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ :** 30సంవత్సరాల మాదిగల ఆకాంక్షను గుర్తించి ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టం చేసి వర్గీకరణ అమలుకు శ్రీకారం చుట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెప్టెంబర్ 1న జరుగనున్న మాదిగల కృతజ్ఞతలు జయప్రదం చేయండి ఊసుపాటి బ్రహ్మయ్యకు మాదిగ ఎస్సీ రిజర్వేషన్లను ఏ బి సి డి గా వర్గీకరించాలని 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏర్పడిన విషయం అందరికీ తెలిసిందే 1994 న ఎమ్మార్పీఎస్ ఏర్పడితే 1997 నాటికి ఎస్సీ వర్గీకరణ జీవో 68 69 లను సాధించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ జీవోలను సవాల్ చేస్తూ మాలలు హైకోర్ట్ ని ఆశ్రయించడం హైకోర్ట్ సింగిల్ వెంచు కొట్టు వేయడం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా డివిజన్ బెంచ్ కి వెళ్లడం తదనంతరం ఎస్సీ వర్గీకరణ జీవోని గవర్నర్ ఆర్డినేషన్ ద్వారా రాష్ట్రపతి ఆమోదంతో 1999 నుండి 2004 వరకు అమలు జరగడం జరిగింది. వర్గీకరణ తరుణంలో మాలలు మరల సుప్రీంకోర్టుని ఆశ్రయించడం సుప్రీంకోర్టు రాజ్యాంగంలో 341 అధికారం ప్రకారమే ఎస్సీ లోని స్టేట్ లోని కొన్ని కులాలను కలపాలని తీసివేయాలన్నా అధికారం రాష్ట్రాలకు ఉందని పార్లమెంటు ద్వారా చట్టం జరగాలని ఎస్సీ వర్గీకరణను రద్దు చేస్తూ 2004 నవంబర్ ఐదున తీర్పునివ్వడం జరిగింది. అప్పటినుండి 2004 నుండి 2024 వరకు పార్లమెంటులో వర్గీకరణకు చట్టం బాధ్యత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకత్వం పేర్లతో ఉన్నటువంటి వ్యక్తి మాదిగలను మభ్యపెడుతున్నట్లు గమనించవచ్చు. కానీ 2004లో సుప్రీంకోర్టు తీర్పులో వర్గీకరణ రద్దు అవ్వడంతో అప్పటికే పంజాబ్ రాష్ట్రంలో వర్గీకరణ అమలవుతున్న సందర్భంలో పంజాబ్ రాష్ట్రంలో వర్గీకరణ. వ్యతిరేకులు సుప్రీంకోర్టు తీర్పుని సాకుగ చూడండి పంజాబ్ రాష్ట్రంలో కూడా వర్గీకరణ చేయడం జరిగింది.పంజాబ్ రాష్ట్రంలో వర్గీకరణకు సానుకూలంగా ఉన్న ప్రభుత్వము 2009 నుండి 2024 వరకు సుప్రీంకోర్టు చేసిన న్యాయ పోరాటం ఫలితంగా 2020 ఆగస్టు 27న అరుణ్ మిశ్రా గారితో కూడిన ధర్మసనం 2004 నాటి ఇవి చిన్నయ్య ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ పై ఇచ్చిన తీర్పు పై పున: సమీక్షించాలని ఏ ఏడుగురు లేదా తొమ్మిది మందితో కూడిన ధర్మాసనం ఏర్పాటు చేయాలని చేసిన సూచన మేరకు 2023లో చంద్ర చూడు నేతృత్వం లో ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు 341 ఆర్టికల్ మరియు తదితర అంశాల పైన సుదీర్ఘ న్యాయ సమీక్ష అనంతరము 2024 ఆగస్టు 1న రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు చేరుకున్న ఇవ్వడం జరిగింది. ఈ తీర్పు రాజ్యాంగబద్ధమైన తీర్పు అని దీనిలో ఎలాంటి రాజకీయ కోణాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ శాసనసభ ఆమోదంతో చట్టం తీసుకోవడంతో తెలంగాణ ప్రభుత్వం మాదిగల పట్ల వర్గీకరణ పట్ల తమ భిన్న దృష్టిని చూసుకోవడంతో పాటు భారతదేశంలోనే వర్గీకరణ అమలు చేసిన రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంటుందని అన్నమాట నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి యావత్ మాదిగల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. నేటికీ సుప్రీంకోర్టు తీర్పు వెలువడి సంవత్సరం కాలమైంది ఈ సంవత్సర కాలంలో కొంత మంది స్వార్థపరులు తీసుకోబడిన స్వార్థపర నిర్ణయాల వలన తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ సాధించామనే సంబరాలు జరుపుకోలేకపోయారు అనేది వాస్తవం. సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయకపోగా మనువాద పార్టీల శాస్త్రీయ బద్ధంగా చట్టం చేసిన ప్రభుత్వంలో పార్లమెంట్లో చట్టబద్ధత చేయని పార్టీలకు మాదిగలను అనువాదం వైపు మళ్లించాలని చూస్తున్న కుట్రలను చింపుకొడుతూ దమ్ముంటే బిజెపి పాలిత రాష్ట్రాలలో వర్గీకరణ అమలు చేయాలని సవాల్ విసిరుతున్నాం. 30 ఏళ్ల వర్గీకరణ సుదీర్ఘ పోరాటంలో అసువులు బారిన అమరులు వేలాదిమంది కార్యకర్తలు త్యాగాల ఫలితంగా సాధించుకొనబడిన ఈ విజయాన్ని మాదిగ అమరవీరులకు అంకితం ఇస్తూ మన ఆశను ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు సెప్టెంబర్ 1 జరిగే మాదిగల కృతజ్ఞత సభకు జయప్రదం చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఆర్ ఫైలింగ్‌కు ఇంకా 50 రోజులు మాత్రమే.. మళ్లీ తేదీ పొడిగిస్తారా?



మీకు ఐటీఆర్ దాఖలు చేయడానికి కేవలం 50 రోజుల సమయం మాత్రమే ఉంది. జరిమానాను నివారించడానికి ముందుగానే ఫైలింగ్, ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయండి. అయితే ఐటీఆర్-5, 6, 7 ఫారమ్‌ల కోసం ఎక్సెల్ యుటిలిటీలు ఇంకా విడుదల కాలేదు.. ఈ సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు తేదీని పొడిగించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి అంటే 2025-26 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడానికి చివరి తేదీని జూలై 31 నుండి సెప్టెంబర్ 15 వరకు పొడిగించారు. తద్వారా పన్ను చెల్లింపుదారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా రిటర్న్‌లను దాఖలు చేయడానికి ఎక్కువ సమయం లభిస్తుంది. అలాగే చివరి క్షణంలో తొందరపడాల్సిన అవసరం లేదు. ఈ సంవత్సరం %1, 2, 3, 4 ఫారమ్‌లకు ఎక్సెల్-యుటిలిటీ ఫారమ్ జారీ చేయడంలో జాప్యం జరిగినందున ఈ గడువును పొడిగించారు. ఎందుకంటే ఈ సంవత్సరం ఈ ఫారమ్‌లలో అనేక మార్పులు జరిగాయి. దీని కారణంగా బ్యాకెండ్ సిస్టమ్‌ను అప్‌గ్రేడ్ చేయాల్సి వచ్చింది. యుటిలిటీని తిరిగి డిజైన్ చేశారు. డేటాను కూడా తనిఖీ చేయాల్సి వచ్చింది. మొత్తం మీద మీకు ఐటీఆర్ దాఖలు చేయడానికి కేవలం 50 రోజుల సమయం మాత్రమే ఉంది. జరిమానాను నివారించడానికి ముందుగానే ఫైలింగ్, ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయండి. అయితే ఐటీఆర్-5, 6, 7 ఫారమ్‌ల కోసం ఎక్సెల్ యుటిలిటీలు ఇంకా విడుదల కాలేదు. దీనితో పాటు, ఐటీఆర్-3 ఫారమ్ ఆన్‌లైన్ యుటిలిటీ కూడా అందుబాటులో లేదు. పన్ను చెల్లింపుదారులు ఐటీఆర్ దాఖలు చేయడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, దీని కారణంగా ఆదాయపు పన్ను శాఖ గడువును మరికొంత కాలం పొడిగించవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

**గడువు మళ్ళీ పొడిగిస్తారా?**

నివేదిక ప్రకారం, 2025-26 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఫారమ్ 5, 6, 7 లలో దాఖలు చేయడానికి గడువు పొడిగింపుకు సంబంధించి అధికారికంగా ఎటువంటి సమాచారం ఇవ్వలేదని %జూ% (డాక్టర్) సురేష్ సురానా తెలిపారు. ఈ ఫారమ్‌ల కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఫైలింగ్ యుటిలిటీలను విడుదల చేయడంలో ఆలస్యం కారణంగా, పన్ను చెల్లింపుదారులు రిటర్న్‌లను దాఖలు చేయడానికి తక్కువ సమయం దొరుకుతుంది. ఇది కాకుండా, 3 ఫారమ్ ఎక్సెల్ యుటిలిటీ ప్రస్తుతం ఎక్సెల్ ఫార్మాట్‌లో మాత్రమే అందుబాటులో ఉంది.ఆధారిత ఆన్‌లైన్ ఫైలింగ్ ఎంపిక ఇప్పటికీ అందుబాటులో లేదు. గడువును మరికొంత కాలం పొడిగించవచ్చు. అయితే దీని గురించి ప్రస్తుతం ఖచ్చితంగా ఏమీ చెప్పలేము. గతంలో, పరిపాలనా లేదా సాంకేతిక జాప్యాల కారణంగా గడువును పొడిగించింది.

## ఓలా-ఉబర్‌లకు ఎదురుదెబ్బ.. ఆ ప్రభుత్వం కొత్త ట్యాక్సీ సేవ యాప్.. ఇప్పుడు మరింత చౌకగా..



ఇన్‌స్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ టెక్నాలజీ (మిత్రా), కొన్ని ప్రైవేట్ టెక్నాలజీ కంపెనీల సహాయంతో ఈ యాప్‌ను తయారు చేస్తున్నట్లు రవాణా మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. ఈ యాప్ తుది సమీక్ష ఆగస్టు 5న మంత్రిత్వ శాఖలో జరుగుతుంది. దీనిలో.. మహారాష్ట్ర ప్రభుత్వం త్వరలో తన సొంత యాప్ ఆధారిత టాక్సీ సేవను ప్రారంభించబోతోంది. ఓలా, ఉబర్ వంటి పెద్ద కంపెనీల ఏకపక్షాన్ని అంతం చేయడమే దీని లక్ష్యం. ఈ కొత్త సేవలో టాక్సీలు, ఆటో రిక్షాలు, బైక్ టాక్సీలు ఉంటాయి. ఓలా-ఉబర్, ఇతర ప్రైవేట్ కంపెనీల కంటే ఈ సేవ చౌకగా ఉంటుందని, యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుందని రవాణా మంత్రి అన్నారు. ఈ యాప్ పేరును నిర్ణయించే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. జై మహారాష్ట్ర, మహా-రైడ్, మహా-యాత్రి, మహా-గో వంటి కొన్ని పేర్లు షార్ట్‌లిస్ట్ చేసింది. వీటిలో తుది పేరును ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సంయుక్తంగా నిర్ణయిస్తారు.

**యువతకు ఉపాధి:**

మహారాష్ట్ర ఇన్‌స్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ టెక్నాలజీ (మిత్రా), కొన్ని ప్రైవేట్ టెక్నాలజీ కంపెనీల సహాయంతో ఈ యాప్‌ను తయారు చేస్తున్నట్లు రవాణా మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. ఈ యాప్ తుది సమీక్ష ఆగస్టు 5న మంత్రిత్వ శాఖలో జరుగుతుంది. దీనిలో ఎమ్మెల్యే ప్రవీణ్ డెరేకర్, సాంకేతిక నిపుణులు యాప్ లక్షణాలను తనిఖీ చేస్తారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ యాప్ సేవను ప్రారంభిస్తున్నారు. ఈ పథకం మహారాష్ట్రలోని వేలాది మంది యువతను ఉపాధి కల్పిస్తుందని మంత్రి సర్నాయక్ అన్నారు.

**సరసమైన కారు రుణ సౌకర్యం:**

హిందూస్తాన్ టైమ్స్ నివేదిక ప్రకారం, ఈ యాప్ సేవలో చేరాలనుకునే నిరుద్యోగ యువతకు ముంబై బ్యాంక్ 10% వడ్డీ రేటుకు కారు రుణాలను అందిస్తుంది. దీనితో పాటు అన్నాసాహెబ్ ఆర్థిక్ వికాస్ మహామండల్, విముక్త జాతి మహామండల్, %వాదీజ% మహామండల్, వంటి ప్రభుత్వ సంస్థలు 11% వడ్డీ సబ్సిడీని అందిస్తాయి. దీనివల్ల అర్హత కలిగిన అభ్యర్థులకు ఈ రుణం దాదాపు వడ్డీ లేకుండా ఉంటుంది. ఈ కొత్త యాప్‌లో బైక్ టాక్సీ సేవ కూడా అందుబాటులో ఉంటుంది. రవాణా శాఖ దాని నియమాలు, నిబంధనలను నిర్ణయించే తుది ప్రక్రియలో ఉంది.

## ఈ బైక్‌లో ఒక్కసారి పెట్రోల్ నింపితే 650 కి.మీ.. నెలకు రూ.3 వేలతో బైక్ సొంతం!



హీరో గ్లామర్ బేస్ డ్రమ్ వేరియంట్ ఆన్-రోడ్ ధర ఢిల్లీలో దాదాపు లక్ష రూపాయలు. ఇందులో ఎక్స్-షోరూమ్ ధరతో పాటు ఛార్జీలు, బీమా మొత్తం కూడా ఉన్నాయి. బైక్ ఆన్-రోడ్ ధర నగరాలు, వేరియంట్లను బట్టి మారవచ్చు.. భారతీయ మార్కెట్లో ప్రజలు తక్కువ బడ్జెట్ మైలేజ్, తక్కువ నిర్వహణ బైక్‌ల కోసం చూస్తున్నారు. మీరు కూడా అలాంటి బైక్ కోసం చూస్తున్నట్లయితే హీరో గ్లామర్ మీకు మంచి ఎంపికగా ఉండవచ్చు. ఇది మాత్రమే కాదు, మీరు రూ. 10,000 డౌన్ పేమెంట్ చెల్లించడం ద్వారా ఈ హీరో బైక్‌కు ఫైనాన్స్ కూడా చేయవచ్చు. ఈ బైక్‌ను ఫైనాన్సింగ్ చేయడానికి ప్రతి నెలా ఎంత చెల్లించాల్సి ఉంటుంది. హీరో గ్లామర్ బేస్ డ్రమ్ వేరియంట్ ఆన్-రోడ్ ధర ఢిల్లీలో దాదాపు లక్ష రూపాయలు. ఇందులో ఎక్స్-షోరూమ్ ధరతో పాటు ఛార్జీలు, బీమా మొత్తం కూడా ఉన్నాయి. బైక్ ఆన్-రోడ్ ధర నగరాలు, వేరియంట్లను బట్టి మారవచ్చు. ఈ బైక్ కొనడానికి రూ.10,000 డౌన్ పేమెంట్ చేస్తే మీరు రూ. 90,000 బైక్ లోన్ తీసుకోవాలి. ఉదాహరణకు మీరు 9 శాతం వడ్డీ రేటుతో 3 సంవత్సరాల పాటు లోన్ తీసుకుంటే మీరు ప్రతి నెలా దాదాపు రూ. 3,000 ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది.

**హీరో గ్లామర్ లక్షణాలు, మైలేజ్:**

హీరో గ్లామర్ 125 %ాజుణ% హెడ్‌ల్యాంప్‌లు అలాగే హజార్డ్ లైట్లతో వస్తుంది. బైక్‌ను స్టార్ట్ చేయడానికి లేదా ఆపడానికి ఒక స్విచ్ అందించింది కంపెనీ. ఈ బైక్‌లో డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్ ఉంది. ఛార్జింగ్ పోర్ట్ ఫీచర్ కూడా బైక్‌లో అందించారు. హీరో గ్లామర్ బైక్ 124.7 కంప్లైంట్ ఇంజిన్‌ను కలిగి ఉంది. ఈ బైక్ ఇంజిన్ 7500 వద్ద 10.53 శక్తిని, 10.4 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ హీరో బైక్‌కు 5-స్పీడ్ గేర్‌బాక్స్ కూడా జోడించింది. బైక్ గరిష్ట వేగం గంటకు 95 కి.మీ, దాని సర్టిఫైడ్ మైలేజ్ లీటర్‌కు 65 కి.మీ. ఈ బైక్‌ను ఫుల్ ట్యాంక్‌తో 650 కి.మీ వరకు నడపవచ్చు.

## బార్ ల పక్కన పక్కన నడుపుతున్న బెల్టుషాపులను తొలగించాలి

### ఎక్సైజ్ నిబంధనల పేరిట వేధింపులు
### ప్రభుత్వం తీసు కొచ్చే కొత్త మద్యం పాలసీలో తమ సమస్య లను పరిగణనలోకి తీసుకొని ప్రవేశపెట్టాలి
### %తమకు న్యాయం చేయాలంటూ తెలంగాణ బార్ అండ్ రెస్టా రెంట్ ఓనర్స్ అసోసియేషన్ వినతి




**తెలంగాణసేన , హైదరాబాద్ :** బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్ గౌడ్ మాట్లాడుతూ... నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులు నడిపిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. 100 చదరపు గజలలో ఉండాల్సిన సిట్టింగ్ రూమ్లు ఎకరం స్థలంలో తినుబండా రాల తో బార్ తరహాలో నడుపుతున్నారన్నారు. జిల్లాలలో రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులకు అనుమతి ఉందని... గ్రేటర్ పరిధిలో 11 గంటల వరకు అనుమతించారని, ఆ సమయాన్ని తగ్గించాలన్నారు. అదే విధంగా బార్ ల పక్కన యథేచ్ఛగా బెల్ట్ షాపులను నడుపుతున్నారని... వాటిని తొలిగించాలన్నా రు. ప్రభుత్వం అక్టోబర్ నెలలో కొత్త మద్యం పాలసీను తీసుకొస్తుందని... తమ సమస్యలను పరిగణలోకి తీసుకుని పాలసీని ప్రవేశపెట్టాలని దామోదర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.రాజు గౌడ్, జి.విజయ్ కుమార్ గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు నిరసన తెలిపారు.

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియే షన్ నాయకులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రభు త్వానికి ప్రధాన ఆదాయ వనరులు అయిన బార్ అండ్ రెస్టారెంట్లపై ఎక్సైజ్ నిబంధనల పేరిట వేధింపులకు గురిచేస్తున్నారని అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆరోపించారు. హైదరాబా ద్ రవీందర్ భారతిలోని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేషీలో అసోసియేషన్ నాయకులు మెమో అందజేశారు.




**'ఎక్సైజ్ నిబంధనల పేరిట వేధింపులు' ...........**

ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న బార్ అండ్ రెస్టారెంట్లపై నిబంధనల పేరిట ఎక్సైజ్ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలంటూ తెలంగాణ బార్ అండ్ రెస్టా రెంట్ ఓనర్స్ అసోసియేషన్ కోరింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మంత్రి జూపల్లి కృష్ణారావును కలవడానికి రవీంద్రభారతి ప్రాంగ ణంలోని ఆయన కార్యాలయానికి వచ్చింది. ఆయన అందుబాటులో లేకపోవడంతో అక్కడి మంత్రి జూపల్లి కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ యజమానుల సంఘం ప్రతినిధులు అధికారికి వినతి పత్రం సమర్పించారు. దామోదర్ మాట్లాడుతూ. గౌడ్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మద్యం దుకాణాలను వదిలి పెట్టి నిబంధనలు పాటిస్తున్న దుకాణాలు, రెస్టారెంట్ల యజమాను లను వేధింపులకు గురిచే స్తున్నారని ఆరోపించారు. వంద చదరపు గజా లలో ఉండాల్సిన సిట్టింగ్ రూమ్లు ఎకరం స్థలంలో తినుబండారాలతో బార్ తరహాలో నడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వం తీసు కొచ్చే కొత్త మద్యం పాలసీలో తమ సమస్య లను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

## విమానాశ్రయం రన్‌వేపై రైల్వే ట్రాక్.. ఎలా సాధ్యం..

# ఈ ప్రత్యేక ప్రదేశం చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే



ఈ విమానాశ్రయం దాదాపు 160 హెక్టార్లలో విస్తరించి ఉంది. దాని గుండా ఒక రైల్వే లైన్ వెళుతుంది. ఇది విమానాశ్రయాన్ని రెండు భాగాలుగా విభజిస్తుంది. ఈ రైల్వేను గిస్బోర్న్ సిటీ వింటేజ్ రైల్వే అని పిలుస్తారు. ఈ రైలు.. సాధారణంగా విమానాశ్రయం రన్‌వేపై విమానాలు మాత్రమే వెళ్తాయి. అదే రైలు రైల్వే ట్రాక్‌పై మాత్రమే వెళ్తాయి. కానీ విమానాశ్రయం రన్‌వేపై రైల్వే ట్రాక్ ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుంది. ఏంటంటే రన్‌వేపై రైల్వే ట్రాక్ ఏర్పాటు చేయడం ఏంటని అనుకుంటున్నారా? మీరు చదివింది నిజమే. ఓ విమానాశ్రయం రన్‌వైపై రైల్వే ట్రాక్ నిర్మించారు. మరి అటు విమానాలు, ఇటు రైళ్లు వెళ్లడం ఎలా సాధ్యమనుకుంటున్నారా? పూర్తి వివరాలు తెలుసుకుందాం..ప్రపంచంలో చాలా విమానాశ్రయాలు ఉన్నాయి. కానీ న్యూజిలాండ్‌లోని గిస్బోర్న్ విమానాశ్రయం పూర్తిగా భిన్నంగా, ఆసక్తికరంగా ఉంటుంది. ఇక్కడ మీరు ఎగిరే విమానాలను మాత్రమే కాకుండా, అదే స్థలం గుండా వెళుతున్న రైలును కూడా చూడవచ్చు. ఇక్కడ విమానాలు టేకాఫ్, ల్యాండ్ అయ్యే మార్గం గుండా ఒక రైల్వే లైన్ వెళు తుంది. ఈ విమానాశ్రయం చాలా ప్రత్యేకమైనది. రైలు వస్తుంటే, విమానం ఆగిపోవాలి. అలాగే ఒక విమానం టేకాఫ్ అవ్వబోతుంటే, రైలు ఆగిపోతుంది. ఇక్కడ రెండూ ఒకదానికొకటి దారి ఇవ్వాలి. మరి విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. లేకుంటే పెద్ద ప్రమాదమే సంభవిస్తుంది. గిస్బోర్న్ విమానాశ్రయం దాదాపు 160 హెక్టార్లలో విస్తరించి ఉంది. దాని గుండా ఒక రైల్వే లైన్ వెళుతుంది. ఇది విమానాశ్రయాన్ని రెండు భాగాలుగా విభజిస్తుంది. ఈ రైల్వేను గిస్బోర్న్ సిటీ వింటేజ్ రైల్వే అని పిలుస్తారు. ఈ రైలు ఆవిరితో నడుస్తుంది. సంవత్సరానికి దాదాపు 15 సార్లు రన్‌వే గుండా వెళుతుంది. ముఖ్యంగా వేసవి కాలంలో ఇక్కడకు ఎక్కువ మంది ప్రజలు వస్తారు. ఈ విమానాశ్రయంలో పనిచేసే వ్యక్తులు రైళ్లు, విమానాలు రెండింటి సమయాన్ని ఒకేసారి నిర్వహిస్తారు. ఎవరు ఎప్పుడు వస్తారో, ఎవరికి ముందుగా దారి ఇవ్వాలి అనే దానిపై వారు పూర్తిగా శ్రద్ధ వహించాలి. ఈ విమానాశ్రయం చిన్నదిగా కనిపించవచ్చు. కానీ ఇది ప్రతి సంవత్సరం 1.5 లక్షలకు పైగా ప్రజలను రవాణా చేస్తుంది. ప్రతి వారం దాదాపు 60 దేశీయ విమానాలు ఇక్కడి నుండి నడుస్తాయి. ఇది కాకుండా ఒక ప్రధాన రన్‌వే, మూడు చిన్న రన్‌వేలు కూడా ఉన్నాయి. ఇది దీనిని మరింత ప్రత్యేకంగా చేస్తుంది. విమానాశ్రయం, రైలు కార్యకలాపాలు రెండింటికీ రోజువారీ పనివేళలు ఉదయం 6:30 నుండి రాత్రి 8:30 వరకు ఉంటాయి. ఆ తర్వాత రన్‌వే మూసివేస్తారు. గిస్బోర్న్ విమానాశ్రయం అనేది ఇంజనీరింగ్, తెలివితేటలు, సమయ ప్రణాళిక సరైన ప్రణాళిక కలిసి చాలా ప్రత్యేకమైనదాన్ని సృష్టించడానికి ఒక ప్రదేశం. ఇక్కడికి వెళ్తే విమానాలు టెకాఫ్ అవుతున్న సమయంలో రైలు ట్రాక్‌పై దూసుకుపోతున్న ఒక సినిమా దృశ్యం బయటకు వచ్చినట్లు అనిపిస్తుంది. మీరు ఎప్పుడైనా న్యూజిలాండ్‌కు వెళితే ఖచ్చితంగా ఈ విమానాశ్రయాన్ని మీ జాబితాలో చేర్చండి. మీరు ఇక్కడికి చేరుకున్న వెంటనే "వావ్, నేను ఇంతకు ముందు ఇలాంటి విమానాశ్రయాన్ని ఎప్పుడూ చూడలేదు!" అని మీరు అంటారు. ఈ విమానాశ్రయం గురించి తెలుసుకుని వినియోగదారులు కూడా ఆశ్చర్యపోతున్నారు. ప్రపంచంలో రైళ్లు ఇప్పటికీ రన్‌వేపై తిరుగుతున్న ఏకైక విమానాశ్రయం గిస్బోర్న్. టాస్మానియాలోని వైన్యార్డ్ విమానాశ్రయం ఒకప్పుడు ఇలాంటి సెటప్‌ను కలిగి ఉంది. కానీ 2005లో రైలు కార్యకలాపాలను నిలిపివేసింది. ఈ సాంకేతిక వింతతో పాటు, గిస్బోర్న్ విమానాశ్రయం ప్రశాంతమైన బీచ్‌లు, పచ్చని పొలాలతో సహా ఈ ప్రాంతపు సుందరమైన ప్రకృతి దృశ్యానికి ప్రవేశ ద్వారంగా పనిచేస్తుంది. అయితే, రన్‌వేపై రైలు, విమానం ఒకదానికొకటి రన్ చేయడం ఓపికగా వేచి ఉండటం అసాధారణ విషయం. ఇలాంటి దృశ్యాన్ని చాలా మంది తమ కెమెరాలో బంధించిన క్షణం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి.

## బ్యాంకుకు వెళ్తున్నారా..? ఈ విషయాలు తెలుసుకోకుంటే ఇబ్బందులు తప్పవు




బ్యాంకుకు వెళ్లాలంటేనే చాలా మంది ఎందుకులే అని లైట్ తీసుకుంటారు. అక్కడి సిబ్బంది సరిగ్గా సమాధానాలు చెప్పకపోవడం, తర్వాత రావాలని చెప్పడం వంటివి జనాలకు చికాకు తెప్పిస్తాయి. కానీ కస్టమర్లకు కొన్ని హక్కులు ఉంటాయి. అవి తప్పక తెలుసుకోవాలి. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. బ్యాంకు అనగానే.. అందరూ ఓ అభిప్రాయానికి వస్తారు.. అక్కడి సిబ్బంది సరిగ్గా రెస్పాన్స్ ఇవ్వరు.. వెళ్తే టైమ్ వేస్ట్ అని అనుకుంటారు. చాలా మంది వెళ్లడానికి వెనకాడతారు. బ్యాంకుకు వెళ్లి ఏదైన డౌట్లు అడిగినప్పుడు కొన్ని సార్లు సిబ్బంది విసుక్కుంటారు. తర్వాత రండి అంటారు.. సరైన సమాధానం చెప్పరు. బ్యాంకులలో చాలా మందికి ఇలాంటి అనుభవం ఎదురూ ఉంటుంది. అయితే బ్యాంకు సిబ్బంది కస్టమర్లతో ఈ విధంగా ప్రవర్తించకూడదు. కస్టమర్ల కోసం ఆర్బీఐ కొన్ని కఠినమైన రూల్స్ రూపొందించింది. బ్యాంక్ ఉద్యోగులు కస్టమర్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటుంది.

**అవగాహన లేకపోవడం వల్లే..**

కస్టమర్లకు వారి హక్కుల గురించి సమాచారం లేకపోవడమే ఉద్యోగుల నిర్లక్ష్యానికి కారణమవుతుంది. ఒక బ్యాంకు ఉద్యోగి తప్పుగా ప్రవర్తిస్తే, కస్టమర్ నేరుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి ఫిర్యాదు చేయవచ్చు. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌కు సైతం కంప్లైంట్ ఇవ్వొచ్చు. అప్పుడు మీ సమస్య వెంటనే పరిష్కారమవుతుంద. సమస్యను నేరుగా ఆర్బీఐకి దృష్టికి తీసుకెళ్లేముందు.. బ్యాంక్ మేనేజర్ లేదా నోడల్ ఆఫీసర్‌కు ముందు ఫిర్యాదు చేయవచ్చు.

**ఎక్కడ ఫిర్యాదు చేయాలి?**

బ్యాంక్ కస్టమర్లు సమస్యల గురించి ఫిర్యాదులను గ్రీవెన్స్ సెల్‌లో నమోదు చేయవచ్చు. దాదాపు ప్రతి బ్యాంకుకు ఫిర్యాదుల పరిష్కార వేదిక ఉంది. ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకుంటారు. మీరు ఏ బ్యాంకు కస్టమర్ అయినా.. మీరు ఆ బ్యాంకు యొక్క కంప్లైంట్ రిడ్రెసెల్‌లో ఫిర్యాదు చేయవచ్చు. దీనితో పాటు టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా బ్యాంకు పోర్టల్‌లో కంప్లైంట్ చేయవచ్చు.బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్.. మీరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉద్యోగిపై బ్యాంక్ మేనేజర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ.. ఎటువంటి చర్య తీసుకోకపోతే.. మీరు నేరుగా బ్యాంక్ అంబుడ్స్‌మన్‌కు కంప్లైంట్ చేయవచ్చు. సంబంధిత బ్యాంకు నుండి 30 రోజుల్లోపు మీకు పరిష్కారం లభించకపోతే.. మీరు ఆర్బీఐ సీఎంఎస్‌లో ఫిర్యాదు చేయవచ్చు.

**ఎలా ఫిర్యాదు చేయాలి..?**

ఫిర్యాదు దాఖలు చేయడానికి.. మీరు వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. వెబ్‌సైట్ హోమ్‌పేజీలో ఇవ్వబడిన ఫైల్ ఎ కంప్లైంట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ప్రత్యామ్నాయంగా, మీరు కు ఇమెయిల్ పంపడం ద్వారా బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదు చేయవచ్చు. బ్యాంక్ కస్టమర్ ఫిర్యాదుల పరిష్కారం కోసం ఆర్బీఐ టోల్ ఫ్రీ నంబర్ 14448 కు కాల్ చేయవచ్చు. దీనిని సమస్యను పరిష్కరించడానికి ఉపయోగించవచ్చు. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌తో, కస్టమర్లు బ్యాంకింగ్ సేవలలోని లోపాల గురించి మాత్రమే కాకుండా లావాదేవీల జాప్యం, యూపీఐ లావాదేవీ వైఫల్యాలు, రుణ సంబంధిత సమస్యల గురించి కూడా సులభంగా ఫిర్యాదు చేయవచ్చు.

# స్వర్గానికే పోటీ ఇచ్చే ఈ బ్లూ బీచ్‌లు.. భారత్?లోనే ది బెస్ట్..







భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. అంతేకాక ఎన్నో పర్యాటక ప్రాంతాలకు ఎంతో ప్రసిద్ధి. ఎన్నో ఆధ్యాత్మిక, ఆకర్షణీయ ప్రదేశాలకు నెలవు ఈ భారతదేశం. ఇక్కడ ఎన్నో సముద్ర తీరప్రాంతాలు కూడా ఉన్నాయి. భారతదేశంలో నీలి రంగు బీచ్‌లు పర్యటకులను ఆకర్షిస్తున్నాయి. భారతదేశంలో కొన్ని నీలిరంగు నీరు ఎక్కువ మంది ప్రజలను ఆకర్షిస్తుంది. ఈ నీటి రంగు ఉండే బిచ్‌ల గురించి తెలుసుకుందాం.

భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. అంతేకాక ఎన్నో పర్యాటక ప్రాంతాలకు ఎంతో ప్రసిద్ధి. ఎన్నో ఆధ్యాత్మిక, ఆకర్షణీయ ప్రదేశాలకు నెలవు ఈ భారతదేశం. ఇక్కడ ఎన్నో సముద్ర తీరప్రాంతాలు కూడా ఉన్నాయి. భారతదేశంలో నీలి రంగు బీచ్‌లు పర్యటకులను ఆకర్షిస్తున్నాయి. భారతదేశంలో కొన్ని నీలిరంగు నీరు ఎక్కువ మంది ప్రజలను ఆకర్షిస్తుంది. ఈ నీటి రంగు ఉండే బిచ్‌ల గురించి తెలుసుకుందాం.

1 / 5

**రాధానగర్ బీచ్, అండమాన్:** మీరు వేసవిలో అండమాన్‌లోని ఈ బీచ్ తప్పకుండా వెళ్లాలి. ఇక్కడి నీలిరంగు నీరు పర్యటకులను , ఎంతగానో , ఆకట్టుకుంటుంది. ఈ బీచ్ 2004లో దేశంలోని 7 అత్యుత్తమ బీచ్‌లలో ఒకటిగా ఉంది.

2 / 5

**ఘోఘ్లా బీచ్, డామన్ అండ్ డయ్యూ:** భారతదేశంలోని ఈ బీచ్ వాటర్ స్కూటర్ పారాసైలింగ్ వంటి సాహస కార్యకలాపాలను కలిగి ఉంది. అయినప్పటికీ బీచ్ ఎంతో శుభ్రంగా కనిపిస్తుంటుంది. ఇక్కడికి వెళ్లి ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది.

3 / 5

**శివరాజ్‌పూర్ బీచ్, గుజరాత్:** ఇది గుజరాత్‌లోని అత్యంత అద్భుతమైన బీచ్‌లలో ఒకటి. రుక్మిణి మందిర్ నుండి కొద్ది దూరంలో ఉంటుంది. ఇక్కడ పర్యటకుల సందడి ఉంటుంది. దీన్ని మీ జీవితంలో ఒక్కసారైనా చూడాలి. ఇక్కడ మంచి ఫోటోలు దిగవచ్చు.

4 / 5

**గోల్డెన్ బీచ్, ఒడిషా:** ఒడిశాలోని ఈ గోల్డెన్ బీచ్ భారతదేశంలోని పరిశుభ్రమైన బీచ్‌లలో ఒకటి. ఈ నీలిరంగు బీచ్ ఒడ్డున మీరు మీ పిల్లలతో కలిసి ఆనందంగా గడపవచ్చు. ఈ బీచ్‌ను చూస్తే అక్కడి నుంచి వెళ్లాలని అనిపించదు.

# నాన్ వెజ్ తినలేని వారికి వరం ఈ గింజలు..

## తరచూ తింటే ఎన్నో లాభాలు..!



మనం ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం వ్యాయామం చేయడం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన ఆహారాలను కూడా తినాల్సి ఉంటుంది. కొందరు వ్యాయామం అయితే చేస్తారు కానీ అనారోగ్యకరమైన ఆహారాలను తింటారు. దీంతో వ్యాయామం చేసిన ఫలితం దక్కదు. కనుక ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం కూడా ముఖ్యమే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అలాంటి ఆరోగ్యకరమైన శక్తినిచ్చే ఆహారాల్లో రాజ్మా గింజలు కూడా ఒకటి. ఇవి చిక్కుడు జాతికి చెందినవి. చూసేందుకు ముదురు గోధుమ రంగులో అచ్చం కిడ్నీల్లాగే ఉంటాయి. అందుకనే ఈ గింజలను కిడ్నీ బీన్స్ అని కూడా అంటారు. రాజ్మా గింజలను ఉత్తరాది వారు ఎక్కువగా తింటారు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఈ గింజలను తినడం వల్ల శక్తి లభించడమే కాదు, పోషకాలను కూడా పొందవచ్చు. అలాగే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. రాజ్మాను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### అధికంగా ప్రోటీన్లు..

రాజ్మా గింజల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా నాన్ వెజ్ తినలేని వారు ఈ గింజలను తింటే ప్రోటీన్లు అధికంగా లభిస్తాయి. దీని వల్ల శరీర కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఒక కప్పు రాజ్మా గింజలను తింటే చాలు మనకు రోజుకు కావల్సిన ప్రోటీన్లు మొత్తం లభిస్తాయి. అందువల్ల నాన్ వెజ్ తినలేని వారికి రాజ్మా గింజలు ఉత్తమ ఆహారం అని చెప్పవచ్చు. అలాగే శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం అధికంగా చేసే వారు సైతం ఈ గింజలను తినవచ్చు. దీంతో కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. కండరాలు నిర్మాణమవుతాయి. మళ్లీ ఉత్సాహంగా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. చురుగ్గా ఉంటారు. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. బద్ధకం పోతుంది. బలహీనంగా ఉన్నవారు రాజ్మాను ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

### మలబద్దకానికి చెక్..

ఈ గింజలను తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో పేగుల్లో మలం కదలికలు సులభతరం అవుతాయి. మలబద్దకం తగ్గుతుంది. ఈ గింజలు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ సైతం పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

### షుగర్ ఉన్నవారికి..

రాజ్మా గింజల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ గింజలను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. పైగా ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక షుగర్ లెవల్స్‌ను తగ్గేందుకు దోహదం చేస్తుంది. రాజ్మాను తింటే శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ గింజల్లో ఫైబర్, పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అధిక బరువు ఉన్నవారు ఈ గింజలను తింటే త్వరగా బరువు తగ్గుతారు. ఈ గింజల్లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా మారుస్తుంది. ఇలా రాజ్మా గింజలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# రైతుకు తోడై నిలిచిన పరిశోధన




ఋతుపవనాల ఎగుళ్ళు దిగుళ్ళు, ఉష్ణ మండల ప్రాంతపు సముద్ర తలాల ఉష్ణోగ్రతలూ, తత్కారణంగా జరిగే ఉష్ణ సంవహన ప్రక్రియలకు సంబంధించి నాలుగున్నర దశాబ్దాల క్రితం తన పరిశోధనతో భారతదేశపు వ్యవసాయాన్ని, పంటలనూ, దేశ ఆర్థిక ప్రణాళికలను ప్రభావితం చేసిన ప్రొ. సులోచనా గాడ్గిల్ 81 సంవత్సరాల వయసులో ఈ జూలై 24న బెంగళూరులో కన్నుమూశారు. ఆమె పరిశోధనల్లో స్థూలంగా గణిత, భౌతిక శాస్త్రాలుబీ వాతావరణ, సముద్ర శాస్త్రాలుబీ వ్యవసాయం, ఆర్థిక శాస్త్రం మొదలైన విభాగాలు కలగలిశాయి. భారత ఋతుపవనాల గురించి అమోఘంగా కృషి చేసి, మూడు వందల ఏళ్ళుగా మనకు ఉన్న అవగాహనను విస్తృతం చేసిన ప్రపంచ స్థాయి శాస్త్రవేత్త డా. సులోచనా గాడ్గిల్. భారత స్వాతంత్ర్యోద్యమంలోనే కాదు, మహిళా విమోచనా కార్యక్రమాలలో కూడా ఒకటిన్నర శతాబ్దం చరిత్ర ఉన్న పూణె నగరంలో సులోచన 1944 జూన్ 7న వేశ్వంత్ పాథక్, ఇందుమతి దంపతులకు జన్మించారు. వీరికి కలిగిన నలుగురు ఆడపిల్లల్లో ఈమె మూడవ సంతానం. ఈమె తాత వైద్యుడిగా సేవలందిస్తూ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న వ్యక్తి. కనుక వాళ్ళింటికి ఎప్పుడూ ఆయన మిత్రులైన పోరాట యోధులు వస్తూ వెడుతూ ఉండేవారు. తండ్రి అల్లోపతిలో ఎం.డి. పట్టాతో పాటు ఆయుర్వేద, - యోగ విధానాలలో పూర్తిగా అవగాహన ఉన్న వైద్యులు. తల్లి మరాఠీ సాహిత్యరంగంలో ప్రముఖులు. పూణెలో ప్రాథమిక విద్య తర్వాత ఆమె హైస్కూల్ విద్య కోసం ఏపీ లోని మదనపల్లి దగ్గర ఉన్న ఋషి ర్యాలీలో చేరారు. మార్కులు, ర్యాంకులతో సంబంధం లేకుండా ఇష్టమైన అంశాన్ని, ఇష్టమైన రీతిలో చదివే అవకాశం తనకు అక్కడ లభించిందనిబీ అదే దృష్టి తన చదువును, జీవితాన్ని తీర్చిదిద్దిందని ఆమె చెప్పేవారు. పూణెలోని ఫెర్గ్యూసన్ కాలేజీలో కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్‌తో బీఎస్సీ చేసిన తర్వాతబీ పూణె విశ్వవిద్యాలయం నుంచి అప్లైడ్ మ్యాథమెటిక్స్‌లో ఎంఎస్సీ 1965 లో పూర్తి చేశారు. ఒకసారి బోర్ కొట్టే క్లాసు ఎగ్గొట్టడానికి కిటికీలోంచి దూకుతున్న సులోచన రెండేళ్ల సీనియరైన మాధవ్ గాడ్గిల్ దృష్టిని ఆకర్షించారు. సులోచన ఎమ్మెస్సీ చదివే సమయంలో మాధవ్ గాడ్గిల్‌తో ఆమె పెళ్ళి జరిగింది. ఆ తర్వాత ఇద్దరూ ఫెలోషిప్ మీద హార్వర్డు యూనివర్సిటీలో చేరారు. పక్షులు, సీతాకోకచిలుకలు, ఏనుగులు, మేఘాలు, నక్షత్రాలు, తోకచుక్కలు పరిశీలించడం తన హాబీ అని చెప్పుకునే సులోచనా గాడ్గిల్ ప్రకృతి ప్రపంచం మీద ఆసక్తి కలిగి హార్వర్డ్ యూనివర్సిటీలో 'ఫిజికల్ ఓషనోగ్రఫీ' అంశాన్ని ఎంచుకున్నారు. తనకు ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ లలో లోతైన అవగాహన ఉందనీబీ అదే సమయంలో తన భర్త మాధవ్‌కు మ్యాథమెటికల్ ఎకాలజీ, ఎవల్యూషనరీ బయాలజీ ఆసక్తికరమైన విషయాలు కావడం వల్ల తన అధ్యయనం హాయిగా సాగిందనీ ఆమె చెప్పేవారు. ప్రొఫెసర్ ఎ.ఆర్. రాబిన్‌సన్ వద్ద ఫిజికల్ ఉష్ణోగ్రఫీ పూర్తి చేసిన తర్వాతబీ అక్కడే ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొ. జూల్స్ చర్నీ వద్ద 'ప్లానిటరీ ఫ్లూయిడ్ డైనమిక్స్'లో పీహెచ్డీ పూర్తి చేశారు. తర్వాత ఋతుపవనాల మీద ఆసక్తి కలిగి చర్నీ వద్దనే ఎమ్ఐటీలో పోస్ట్-డాక్టోరల్ రీసెర్చ్ ముగించారు. అమెరికాలో ఆరేళ్ల పాటు మూడు విలక్షణమైన విభాగాలను శోధించి భర్తతో కలిసి 1971లో భారతదేశం తిరిగి వచ్చారు. అప్పటికి ఆమె ఋతుపవనాల తీరుతెన్నుల గురించి పట్టు సాధించడంతో వాతావరణంలో మార్పులను విశ్లేషించే రీతిలో పరిశోధన చేపట్టడానికి సాహసం చేశారు. ఈ పరిశోధన కొనసాగింపుగా పంటలకొచ్చే తెగుళ్లు, రోగాలు, కరువు పరిస్థితులు వంటివి ముందుగా వివరించే రీతిలో దేశానికి దోహదపడ్డారు. 1971లో భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత సులోచనా గాడ్గిల్ సీఎస్ఐఆర్ పూల్ ఆఫీసర్‌గా పూణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రోపికల్ మెటీరాలజీలో ఓ రెండేళ్ల పాటు పనిచేయడంతో వాతావరణానికి సంబంధించి నిష్ణాతులైన ఆర్. అనంతకృష్ణన్, డి.ఆర్. శిక్కా లతో పరిశోధన చేసే అవకాశం కలిగింది. 1973లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ డైరెక్టర్‌గా ప్రముఖ అంతరిక్ష విజ్ఞానవేత్త సతీష్ ధావన్ ఫ్లూయెడ్ డైనమిక్స్‌లో ఋతుపవనాల గురించి పరిశోధన చేయాలని సెంటర్ ఫర్ థియరిటికల్ స్టడీస్ విభాగాన్ని ప్రారంభించి, సులోచనా గాడ్గిల్‌ను ఆహ్వానించి, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా తీసుకున్నారు. అదే సమయంలో అదే విభాగంలో మ్యాథమెటికల్ ఎకాలజీకి సంబంధించి మాధవ్ గాడ్గిల్ కూడా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అవకాశం పొందారు. క్రమంగా ఈ విభాగమే 'సెంటర్ ఫర్ అట్మాస్పియరిక్ అండ్ ఓషనిక్ సైన్సెస్'గా మారి ఇక్కడ విశేషమైన పరిశోధనలు జరిగాయి. ఉష్ణమండల సముద్రాల పైన ఉండే మేఘమాలికల వర్షస్వభావం అనేది ఆయా సముద్రతలాల ఉష్ణోగ్రతల మీద ఆధారపడి ఉంటుంది. ఈ ఉష్ణోగ్రత 28డిగ్రీల సెల్సియస్ ఉన్నప్పుడు అత్యధిక వర్షపాతం పడే అవకాశం ఉందని సులోచనా గాడ్గిల్ బృందం చేసిన పరిశోధనలలో తేలింది. నేరుగా జన సామాన్యంతో, దేశ ఆర్థిక భద్రతతో ముడిపడిన పరిశోధనాంశం కనుక ఆమె సదా రైతులతో ముచ్చటిస్తూ క్షేత్రస్థాయి నివేదికలను అధ్యయనం చేసేవారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో కర్ణాటక రాష్ట్రం లోని పావగడ ప్రాంతపు రైతుల నుంచి తెగుళ్లు, చీడపీడల గురించి సమాచారం అందుకొని పరిశోధన కొనసాగించడం విశేషం. 2016లో భూ విజ్ఞాన శాస్త్రాల మంత్రిత్వ శాఖ జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేస్తూ 'ఏ ఆర్థిక శాస్త్రవేత్తా సాధించని రీతిలో సులోచనా గాడ్గిల్ విజయం సాధించార'ని పేర్కొన్నది. గత ఐదు దశాబ్దాలలో మనదేశపు జీడీపీలో వ్యవసాయం పాత్ర తగ్గినాబీ కరువు ప్రభావం మాత్రం అలాగే రెండు నుంచి ఐదు శాతంగా దాదాపు స్థిరంగా ఉందని ఈమె పరిశోధన తేల్చింది. సులోచన భర్త మాధవ్ గాడ్గిల్ జీవావరణ శాస్త్రవేత్త మాత్రమే కాకుండా రచయితగా, కాలమిస్ట్‌గా కూడా ప్రఖ్యాతులు. పశ్చిమ కనుమల జీవావరణాన్ని అధ్యయనం చేయడానికి 2010లో ఏర్పరిచిన గాడ్గిల్ కమిషన్‌తో సుప్రసిద్ధులు. సులోచనా గాడ్గిల్ కూతురు జర్నలిస్టుగా ఉంటూ స్పానిష్ భాషను బోధిస్తుంటారు గురించి విశేషమైన పరిశోధన చేసిన ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తగా కలకాలం గుర్తుండిపోతారు.

# జల ఖడ్గం



జల ఖడ్గంతో అడుగులేస్తూ గొంతులు తడిపే భాగ్యానికి చేతులు కలుపుతూ సాగాలి తడి ఆరిన బతుకుల్లో చైతన్యం ఒంపుతూ కదలా నీరుగారిన జీవనాల్లో కన్నీరును తుడిచిపెట్టాలి ఒక వంతు పోరాటం మరో తంతు ఆరాటమై పదును తగ్గిన కాల్వలకు అదును చూసి పదును పెట్టాలి జల ఉద్యమ వెలుగు రేఖలై ప్రతి మనిషి ముందుకెళ్లాలి పోరాటపు పటిమతోటి పంటల గొంతును తడపాలి ఎండిన నేలకు చేదోడుగా ఉద్యమ స్ఫూర్తితో భుజం తట్టి తడి నింపుతూ ఊపిరి కావాలి జలం కోసం జనం కదిలి ఏకస్వరమై ఏకమై ప్రతిఘటిస్తూ జలం హక్కు నినాదమై సంఘటితమై సాధించుకోవాలి అక్షర యజ్ఞానికి సిరాతో ఆజ్యం పోస్తూ కవనాలతో మమేకమౌతూ మనసులోని భావాలు కెరటాలై ఉవ్వెత్తున ఎగరాలి జల ఖడ్గం పదును తీరులో సామరస్యం ఉప్పొంగిపోవాలి అక్షరాలతో కవన యుద్ధం చేయాలి మసును కదిలించే కావ్యానికి వెలుగు నింపుతూ వెళ్లాలి

# ట్రంప్ టారిఫ్ దూకుడు



మన దేశంలో తయారైన సరుకులు అమెరికాకు ఎగుమతి చేయాలంటే 25 శాతం సుంకం కట్టక తప్పదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫర్మానా జారీచేశారు. ఓ వైపు వాణిజ్య చర్చలు జరుగుతుండగానే ట్రంప్ ఇలా పాతిక శాతం టారిఫ్ ప్రకటించడం, దీనికి అదనంగా జరిమానా విధిస్తామని చెప్పడం భారత్‌ను దిగ్భ్రాంతికి గురిచేసింది. రష్యా తో సన్నిహిత సంబంధాలు, రక్షణ, ఇంధన లావాదేవీలు కొనసాగిస్తున్నందుకు భారత్‌కు ట్రంప్ వేసిన శిక్ష ఇది. నిజానికి ట్రంప్ భారత్‌పై విరుచుకుపడటం ఇదే మొదటిసారి కాదు. తొలి విడత పదవీకాలంలోనే ఆయన కరోనా సమయంలో మందుల సరఫరా విషయమై భారత్ మెడలు వంచేందుకు ప్రయత్నించారు. ఇక రెండో విడత పదవి చేపట్టిన తర్వాత వీసాలు, ఉద్యోగాల విషయంలో భారత్‌పై కత్తులు నూరుతూనే ఉన్నారు. మొన్నటికి మొన్న బ్రిక్స్‌లో డాలర్‌కు ప్రత్యామ్నాయం గురించిన ప్రస్తావన రాగానే భారత్ సహా కూటమిలోని దేశాలన్నిటిపై వంద శాతం టారిఫ్ వేస్తానని బెదిరించారు. ట్రంప్ ముందుగా చెప్పినట్టుగానే ఇప్పుడు టారిఫ్ వేశారు. 'అబ్ కీ బార్ ట్రంప్‌కి సర్కార్' అని గతంలో ప్రచారం చేసిన మోదీ.. ట్రంప్‌కు కళ్లెం వేయడంలో విఫలమవుతున్నారు. పహల్గాం ఉగ్రదాడి పర్యవసానంగా పాక్‌పై భారత్ జరిపిన సైనికదాడిని 'నేనే ఆపించాను' అని ట్రంప్ పదే పదే చెప్పుకొన్నారు. దీంతో విధానపరంగా మోదీ ప్రభుత్వం ఆత్మసమర్థనలో పడింది. పాక్‌తో తృతీయపక్షం మధ్యవర్తిత్వం అంగీకరించరాదన్నది భారత్ సుస్థిర విధానం. ఇప్పుడు అదికాస్తా నీరుగారిపోయింది. ఇప్పుడు టారిఫ్ యుద్ధం ప్రకటించినా భారత ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నది తప్ప, దీటైన జవాబివ్వడం లేదు. కనీసం బ్రెజిల్ ప్రభుత్వం అమెరికాను ఎదిరిస్తు న్న స్థాయిలో కూడా మోదీ సర్కారు వ్యతిరేకించకపోవడం ప్రధాని అశక్తతను బయటపెడుతున్నది. ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చే కొత్త సుంకాలకు సంబంధించి రం గాలవారీగా రేట్ల గురించిన సవివర సమాచారం ఇంకా అందుబాటు లో రానప్పటికీ, మన దేశంలోని వస్త్ర, ఔషధ, ఆభరణాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, ఫార్మా పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతాయని అం చనా వేస్తున్నారు. వీటి మీద ఆధారపడిన కోట్ల మంది ఉద్యోగుల కుటుంబాలూ ప్రభావితమవుతాయని చెప్పవచ్చు. ఈ దెబ్బతో దక్షిణాసియా దేశాల్లో భారత్‌కు అమెరికా ప్రాధాన్య హోదా కల్పిస్తుందన్న ఆశలూ ఇగిరిపోయాయి. మరోవైపు ఈ ప్రకటనను వెన్నంటే పాకిస్థాన్‌తో చమురు క్షేత్రాల అభివృద్ధిపై ఒప్పందానికి వచ్చినట్టు అమెరికా అధ్యక్షుడు వెల్లడించడం గమనార్హం. ఏకైక అగ్రరాజ్యానికి ఎవరు 'అత్యంత' సన్నిహితులో దీనితో తేలిపోయింది. మోదీ సర్కారు భారత విదేశాంగ విధానం దారుణ వైఫల్యాన్ని ఇది ఎత్తిచూపుతున్నది. భారత్ ఇప్పటికిప్పుడు అలీనోద్యమ కాలం నాటి స్వతంత్ర ప్రతిపత్తికి మళ్లడం సాధ్యపడకపోవచ్చు. కానీ, కనీసం బ్రెజిల్ తరహాలో అమెరికాకు దీటైన జవాబు ఇవ్వవచ్చు. అందుకు ఇతర దేశాలను కూడగట్టవచ్చు. ట్రంప్ నిరంకుశ ధోరణిని ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ నిలువరించలేం. ట్రంప్‌కు అమెరికా ప్రయోజనాలు ముఖ్యమైనప్పుడు మన కేంద్ర సర్కారుకు భారత ప్రయోజనాలే పరమావధి కావాలి కదా!.

## ప్రయత్నించకుండానే బరువు తగ్గుతున్నారా..? ఇది మంచిది కాదట.. నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..?



షుగర్ అనేది కేవలం వ్యాధి కాదు.. అది జీవనశైలికి సంబంధించిన పెద్ద హెచ్చరిక. చాలా మంది ప్రారంభ లక్షణాలను గుర్తించకపోవడం వల్ల సమస్య ఎక్కువవుతుంది. ఎక్కువ దాహం, అలసట, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తే తప్పకుండా వైద్య సలహా తీసుకోవాలి. ముందస్తు జాగ్రత్తలతో షుగర్‌ను అదుపులో ఉంచవచ్చు. షుగర్ జబ్బు మాత్రమే కాదు.. ఎక్కువగా మన జీవనశైలికి సంబంధించిన సమస్య. షుగర్ మొదట్లో కొన్ని ముఖ్యమైన లక్షణాలు కనిపించినా.. చాలా మంది వాటిని మామూలుగా తీసుకుంటారు. ఈ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే.. సమస్య తీవ్రం కాకుండా జాగ్రత్త పడవచ్చు. షుగర్ జబ్బును సూచించే 7 లక్షణాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.ఎక్కువగా దాహం, ఆకలి మీకు మామూలు కంటే ఎక్కువగా దాహం వేస్తోందా..? లేదా తరచూ ఆకలిగా ఉందా..? ఇవి షుగర్ కు సంబంధించిన ముఖ్యమైన సంకేతాలు కావచ్చు. శరీరంలో చక్కెర సరిగా ఉపయోగపడకపోతే.. శరీరం ఎక్కువ నీటిని కోరుతుంది. దీని వల్ల దాహం పెరుగుతుంది. అలాగే తగినంత శక్తి అందకపోవడం వల్ల ఆకలి కూడా ఎక్కువగా ఉంటుంది.

**తరచుగా టాయిలెట్‌కు వెళ్లడం**

మీరు గంటకోసారి టాయిలెట్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే.. దాన్ని మామూలు అలవాటుగా తీసుకోవద్దు. శరీరం ఎక్కువ చక్కెరను బయటకు పంపడానికి ఎక్కువగా మూత్రాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఇది షుగర్ జబ్బుకు ముఖ్యమైన గుర్తు.

**బరువు తగ్గడం**

ప్రయత్నించకుండానే బరువు తగ్గుతున్నారా..? ఇది కేవలం మంచి ఆరోగ్యానికి గుర్తు కాదు. శరీరం సరైన శక్తిని పొందకపోతే.. కొవ్వు, కండరాలు తగ్గడం మొదలుపెట్టి బరువు తగ్గుతుంది. ఇది షుగర్ లక్షణంగా చూడవచ్చు.

**అలసట, శక్తి తగ్గడం**

ఏ పని చేసినా అలసటగా అనిపిస్తోందా..? ఉదయం లేవగానే నీరసంగా ఉంటే.. రక్తంలో గ్లూకోజ్ సరిగా ఉపయోగించబడకపోవడం వల్ల అది జరగవచ్చు. ఇది కూడా షుగర్ జబ్బుకు గుర్తు కావచ్చు.

**కళ్ళు మసకబారడం, తిమ్మిర్లు**

చూపు సరిగా లేకపోవడం, కళ్ళు పొడిగా అనిపించడం, చేతులు లేదా కాళ్ళలో తిమ్మిర్లు రావడం కూడా షుగర్ జబ్బు ప్రభావమే కావచ్చు. ఇది నరాల వ్యవస్థపై ప్రభావం చూపుతుందని సూచిస్తుంది.

**గాయాలు నెమ్మదిగా మానడం**

మీకు గాయాలు లేదా దెబ్బలు తగిలితే అవి మానడానికి ఆలస్యం అవుతోందా..? ఇది రక్త ప్రసరణ సమస్యల వల్ల జరుగుతుంది. ఇది షుగర్ జబ్బు కారణంగా సంభవించవచ్చు.

**చర్మం పొడిబారడం, నల్ల మచ్చలు**

చర్మం పొడిగా మారడం, మోకాళ్ల దగ్గర, మెడ చుట్టూ నల్లటి మచ్చలు ఏర్పడటం కూడా ఇన్సులిన్ సరిగా పనిచేయడం లేదని గుర్తు కావచ్చు. పైన చెప్పిన లక్షణాల్లో ఏవైనా తరచూ కనిపిస్తే.. వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవడం మంచిది. షుగర్ జబ్బును మొదట్లోనే గుర్తించి.. ఆహారం, వ్యాయామం, జీవనశైలిలో మార్పులతో అదుపులో ఉంచుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు.

## మహిళలకు ఉచితంగా రూ.50 వేల ఎగ్ కార్ట్ యూనిట్లు.. భలే బిజినెస్



మహిళలకు ఇది గొప్ప శుభవార్త! ప్రభుత్వం ఉచితంగా రూ. 50,000 విలువైన ఎగ్ కార్ట్ యూనిట్లను అందిస్తోంది.గుడ్లు కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదు, ఆదాయాన్ని కూడా తెచ్చిపెట్టగలవు, ఈ వినూత్న పథకం ద్వారా మహిళలు వ్యాపారవేత్తలుగా మారి, ప్రతిరోజూ ఆదాయం సంపాదించడమే కాకుండా, సమాజానికి పోషకాహారాన్ని అందించనున్నారు,రాష్ట్ర ప్రభుత్వం ఒక వినూత్న పథకాన్ని ప్రారంభించింది.. గుడ్లు కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదు, ఆదాయాన్ని కూడా తెచ్చిపెట్టగలవు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో గుడ్లతో తయారయ్యే వంటకాలకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఫ్రైడ్ రైస్, నూడుల్స్, రోల్స్, బజ్జీ, ఆమ్లెట్ వంటివి సర్వసాధారణం కాగా, ఎగ్-65, పరోటా విత్ ఎగ్, గోంగూర విత్ ఎగ్, దోశ, ఎగ్ ఫ్రై రోస్ట్, హరియాలీ మసాలా వంటి ప్రత్యేకమైన వంటకాలు అరుదుగా లభిస్తాయి. ఈ నేపథ్యంలో, ప్రజలంతా ప్రతిరోజూ గుడ్లు తినే అలవాటును ప్రోత్సహించడానికి, అన్ని రకాల గుడ్డు వంటకాలను ఒకేచోట అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక వినూత్న పథకాన్ని ప్రారంభించింది.

**మహిళా సాధికారతే లక్ష్యం:**

ప్రభుత్వం ప్రత్యేకమైన ఎగ్ కార్ట్ యూనిట్లను ఏర్పాటు చేసి, వాటిని మహిళలకు ఉచితంగా అందజేయాలని నిర్ణయించింది. దీని ద్వారా మహిళలకు ఉపాధిని పెంపొందించడమే కాకుండా, ప్రజల ఆరోగ్యానికి కూడా తోడ్పడటం ప్రభుత్వ లక్ష్యం. ఈ ఎగ్ కార్ట్స్ ద్వారా ఒకేచోట అన్ని రకాల గుడ్డు వంటకాలు రుచికరంగా, శుభ్రంగా, తక్కువ ధరకు లభిస్తాయి. ఇది ఒక వైపు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తే, మరోవైపు ప్రజలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కూటమి ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తోంది, స్వయం ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించింది.

**పథకం వివరాలు:**

ఈ పథకం కింద ఒక్కో ఎగ్ కార్ట్ యూనిట్ విలువ దాదాపు రూ. 50,000 ఉంటుంది. ఇది పూర్తిగా ఉచితంగా మహిళలకు అందిస్తారు. నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ భాగస్వామ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 1,000 మంది మహిళలకు ఈ యూనిట్లు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తొలి విడతగా జిల్లాలో 40 మంది మహిళలను ఎంపిక చేసి, వారికి ఈ నెల 25న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా యూనిట్లు పంపిణీ చేశారు. మిగిలిన లబ్ధిదారులకు కూడా వచ్చే వారంలో యూనిట్లు అందజేస్తారు.

**యూనిట్‌లో లభించే సదుపాయాలు:**

ఈ ఎగ్ కార్ట్ యూనిట్‌లో ఒక స్టాల్‌తో పాటు వ్యాపారం నిర్వహించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు ఉంటాయి. వీటిలో:

**రుణ సదుపాయం కూడా:**

ఈ యూనిట్ ద్వారా మొదలైన వ్యాపారం మంచి ఆదాయాన్ని ఇచ్చేలా చూసేందుకు, అవసరమైన వారికి రుణ సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తోంది. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి వంటి పథకాల కింద మహిళలకు వడ్డీ రహిత రుణాలను అందిస్తామని డీఆర్డీఏ అధికారులు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా ఒకవైపు మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా మారగలుగుతారు, మరోవైపు సమాజానికి పోషకాహారాన్ని అందించే ఒక మంచి వ్యవస్థ ఏర్పడుతుంది. ఇది మహిళల సాధికారతకు చక్కటి మద్దతుగా నిలవనుంది.

## భారతీయ కరెన్సీ నోట్లు ఏ పదార్థంతో తయారు చేస్తారో తెలుసా..? అదేంటో తెలిస్తే అవాక్కే..



భారతీయ కరెన్సీ నోట్ల కాగితం కొంచెం భిన్నంగా ఉంటుందని మీరు గ్రహించి ఉంటారు. కానీ, అది కాగితం కాదని, అది వేరే విషయం అని మీకు తెలుసా.? అవును కరెన్సీ నోట్లు ఏ పదార్థాలతో తయారు చేస్తారో మీకు తెలుసా? మీరు అనుకున్నట్లుగా కరెన్సీ నోట్లు కాగితంతో తయారు చేయబడవు. అవును మన దేశంలో కరెన్సీ నోట్లు 100శాతం.. భారతీయ కరెన్సీ నోట్ల కాగితం కొంచెం భిన్నంగా ఉంటుందని మీరు గ్రహించి ఉంటారు. కానీ, అది కాగితం కాదని, అది వేరే విషయం అని మీకు తెలుసా.? అవును కరెన్సీ నోట్లు ఏ పదార్థాలతో తయారు చేస్తారో మీకు తెలుసా? మీరు అనుకున్నట్లుగా కరెన్సీ నోట్లు కాగితంతో తయారు చేయబడవు. అవును మన దేశంలో కరెన్సీ నోట్లు 100శాతం కాటన్ తో తయారు చేయబడతాయి. మన దేశంలోనే కాదు, చాలా దేశాలలో కరెన్సీ నోట్లను తయారు చేయడానికి పత్తిని ఉపయోగిస్తారు. కాగితం కంటే పత్తి బలంగా, మన్నికగా ఉంటుంది. అందుకే కరెన్సీ నోట్ల తయారీలో పత్తిని ఉపయోగిస్తారు. భారతదేశంలో నోట్లు నాలుగు ప్రెస్‌లలో ముద్రించబడతాయి. వాటిలో రెండు భారత ప్రభుత్వం కింద, రెండు రిజర్వ్ బ్యాంక్ కింద పనిచేస్తున్నాయి. ఈ ముద్రణాలయాలు నాసిక్, దేవాస్, మైసూర్, సల్బోనిలలో ఉన్నాయి. ఇక్కడ బ్యాంకు నోట్లను ముద్రిస్తారు. ఇకమనం నాణేల గురించి మాట్లాడుకుంటే, అవి సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నాలుగు మింట్లలో తయారు చేయబడతాయి. ఈ మింట్‌లు ముంబై, హైదరాబాద్, కోల్‌కతా, నోయిడాలో ఉన్నాయి. ఈ నాణేలను రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 38 కింద జారీ చేస్తారు. నోటును మరింత మన్నికగా చేయడానికి, పత్తితో గాటిన్, అంటుకునే ద్రావణాలను ఉపయోగిస్తారు. చిరిగిన లేదా టేప్ చేయబడిన కరెన్సీ నోట్లను మార్పిడి చేసుకోవడానికి ఏ బ్యాంకు కూడా నిరాకరించకూడదు. బ్యాంకు ఉద్యోగులు నిరాకరిస్తే కస్టమర్లు ఆర్‌బిఐకి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చు.

## మహిళలకు గుడ్‌న్యూస్.. భారీగా తగ్గిన బంగారం ధర..! తులం ఎంతలో వస్తుందంటే..?



రూపాయి విలువ పెరుగుదలతో బంగారం ధరలు భారీగా తగ్గాయి. గురువారం, బంగారం ధర 10 గ్రాములకు 500 వరకు తగ్గింది. వెండి ధరలు కూడా కిలోకు 2000 తగ్గాయి. అమెరికా సుంకాలు, ముడిచమురు ధరల తగ్గుదల, జోక్యం వంటి అంశాలు రూపాయి బలపడటానికి కారణమయ్యాయి. రూపాయి విలువ పెరుగుదలతో బంగారం విలువ భారీగా తగ్గింది. గురువారం దేశ రాజధానిలో బంగారం ధర రూ.500 తగ్గి రూ.98,020కి చేరుకున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. బుధవారం 99.9 శాతం స్వచ్ఛత బంగారం 10 గ్రాములకు రూ.98,520 వద్ద ముగిసింది. దేశ రాజధానిలో గురువారం 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర 10 గ్రాములకు రూ.400 తగ్గి రూ.97,800కి చేరుకుంది (అన్ని పన్నులు కలిపి). గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ.650 పెరిగి రూ.98,200 వద్ద ముగిసింది. అలాగే గురువారం వెండి ధరలు కిలోకు రూ.2,000 తగ్గి రూ.1,12,000కి చేరుకున్నాయి (అన్ని పన్నులు కలిపి). బుధవారం కిలోకు రూ.1,14,000 వద్ద ముగిసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దిగుమతులపై 25 శాతం సుంకాలు, రష్యన్ ముడి చమురు కొనుగోలుకు జరిమానా విధించిన తర్వాత, ముడి చమురు ధరలు తగ్గడం, అనుమానాస్పద జోక్యం మధ్య, రూపాయి విలువ దాని ఆల్ టైమ్ కనిష్ట స్థాయి నుండి 22 పైసలు కోలుకుని డాలర్‌తో పోలిస్తే 87.58కి చేరుకుంది. ఆగస్టు 1 గడువుకు ముందు వాణిజ్య ఒప్పందం లేనందున అమెరికా భారత దిగుమతులపై 25 శాతం సుంకాన్ని ప్రకటించిన తరువాత, బుధవారం రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే 87.80 వద్ద ఆల్-టైమ్ కనిష్ట స్థాయికి పడిపోయింది. గురువారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దిగుమతులపై 25 శాతం సుంకాలు, రష్యన్ ముడి చమురు కొనుగోలుకు జరిమానా విధించిన తర్వాత, ముడి చమురు ధరలు తగ్గడం, అనుమానాస్పద జోక్యం మధ్య, రూపాయి విలువ దాని ఆల్ టైమ్ కనిష్ట స్థాయి నుండి 22 పైసలు కోలుకుని డాలర్‌తో పోలిస్తే 87.58కి చేరుకుంది. ఆగస్టు 1 గడువుకు ముందు వాణిజ్య ఒప్పందం లేనందున అమెరికా భారత దిగుమతులపై 25 శాతం సుంకాన్ని ప్రకటించిన తరువాత, బుధవారం రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే 87.80 వద్ద ఆల్-టైమ్ కనిష్ట స్థాయికి పడిపోయింది.

# అమెరికాకు కోలుకోలేని దెబ్బ.. 35 యుద్ధ విమానాలను కొనుగోలుకు భారత్ నిరాకరణ

భారత్‌పై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పిడుగు వేశారు. పాతిక శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి అనేక కారణాలు చెబుతున్నా.. అక్కసుతోనే ఈ టారిఫ్‌లు వేశారన్నది సుస్పష్టం. బ్రిక్స్‌లో భాగమైనందుకు, రష్యా ఆయిల్ కొంటున్నందుకు, తమ వస్తువులపై ఎక్కువ పన్నులు వేస్తున్నందుకు ఇలా అనేక విషయాలను మనసులో పెట్టుకుని ట్రంప్ భారత్‌పై పిడుగులాంటి టారిఫ్‌ను సంధించారు. ఇది ప్యూర్ మైండ్‌గేమ్‌తో తీసుకున్న డెసిషన్. దీంతో భారత్‌లో పొలిటికల్ దుమారం కూడా చెలరేగింది. ఈ క్రమంలోనే వాణిజ్య ఒప్పందం గురించి భారత్-అమెరికా మధ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఈలోగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 7 నుండి ఈ సుంకాలు అమలులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే భారతదేశం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నివేదిక ప్రకారం, అమెరికాకు %ఖీ%-35 యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి భారత్ నిరాకరించింది. అమెరికన్ ఉత్పత్తుల కొనుగోలును వేగవంతం చేయాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పటికీ, అమెరికా నుండి అదనపు రక్షణ ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం లేదని అధికారులను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ తన కథనంలో పేర్కొంది. బ్లూమ్‌బెర్గ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, %ఖీ%-35 స్టీల్త్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ కొనుగోలుపై ఆసక్తి లేదని భారత్ అమెరికాకు తెలియజేసిందని పేర్కొంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 2025లో అమెరికాను సందర్శించారు. వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిశారు. ఈ సందర్భంగా, ట్రంప్ భారతదేశానికి 35 యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకొచ్చారు. అయితే దేశీయంగా రక్షణ పరికరాల ఉమ్మడి రూపకల్పన, తయారీపై దృష్టి సారించిన భాగస్వామ్యాలపై భారత ప్రభుత్వం ఎక్కువ ఆసక్తి చూపుతుందని అధికారులు తెలిపారు.



దీనిపై భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించలేదు. ఆగస్టు 1 నుండి భారతదేశం నుండి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. రష్యా నుండి దిగుమతులకు శిక్షాత్మక చర్యగా భారతదేశంపై జరిమానాను కూడా విధించారు. ఇది 25 శాతం సుంకం నుండి వేరుగా ఉంటుంది. భారతదేశం సుంకాలు చాలా ఎక్కువగా ఉన్నందున అమెరికా భారతదేశంతో సాపేక్షంగా తక్కువ వాణిజ్యం చేసిందని ట్రంప్ భావిస్తున్నారు. భారతదేశంపై డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించిన తర్వాత, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు. సుంకాల ప్రభావాలను అంచనా వేస్తున్నామని, జాతీయ ప్రయోజనాలను పరిరక్షించడానికి, ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పియూష్ గోయల్ అన్నారు. రైతులు, కార్మికులు, వ్యవస్థాపకులు, ఎగుమతిదారులు, పరిశ్రమలోని అన్ని వాటాదారుల రక్షణ, ప్రోత్సాహానికి మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతనిస్తుందని పియూష్ గోయల్ పార్లమెంటులో స్పష్టం చేశారు.

# మందుబాబులారా మీకో గుడ్‌న్యూస్.. ఖాళీ మద్యం సీసా తిరిగి ఇస్తే రూ. 20లు వస్తాయ్..! ట్విస్ట్ ఏంటంటే..



మందుబాబులకు ఇదేదో పనికొచ్చే వార్తల ఉందే.. అవును, నిజంగానే వారికి ఈ వార్త పనికొస్తుంది... ఎందుకంటే దాదాపుగా అందరూ తాగేసిన తరువాత ఖాళీ మద్యం సీసాలను పడేస్తుంటారు. కొందరు ఖాళీ బీర్ సీసాలను అర్ధ రూపాయికి, రూపాయికి అమ్మేస్తుంటారు. కానీ, ఇకపై అలా చేయకండి.. ఖాళీ మద్యం సీసాలను తిరిగి ఇస్తే రూ. 20 చెల్లించాలని నిర్ణయించింది ప్రభుత్వం.. పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్టుగా ప్రకటించింది. ఇంతకీ ఎక్కడంటే.. పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కేరళ రాష్ట్ర పానీయాల కార్పొరేషన్ (బెవ్కో) అవుట్‌లెట్లలో విక్రయించే మద్యం బాటిళ్లను తిరిగి తీసుకోవడానికి ఒక కొత్త ప్రణాళిక రూపొందించింది. సెప్టెంబర్‌లో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించి, ప్లాస్టిక్, గాజు సీసాలలో విక్రయించే మద్యంపై అదనంగా రూ.20 వసూలు చేయబడుతుంది. వినియోగదారులు బాటిళ్లను అవుట్‌లెట్‌కు తిరిగి ఇచ్చినప్పుడు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని ఎక్సైజ్ శాఖ తెలిపింది. ఈ రూ.20ని అదనపు ఛార్జీగా చూడకూడదని, బాధ్యతాయుతమైన వినియోగంలో పెట్టుబడిగా చూడాలని ఎక్సైజ్ మంత్రి ఎం.బి. రాజేష్ స్పష్టం చేశారు. ట్రాకింగ్, వాపసులను సులభతరం చేయడానికి ప్రతి బాటిల్‌కు క్యూఆర్ కోడ్ జతచేయబడుతుంది. ప్రస్తుతం కేరళ బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా ఏడాదికి దాదాపు 70 కోట్ల మద్యం సీసాలు అమ్ముడవుతున్నాయి. వీటిలో కేవలం 56 కోట్ల బాటిళ్లు మాత్రమే రీసైకిల్ అవుతున్నాయని ప్రభుత్వం తెలిసింది. మిగిలినవి పర్యావరణానికి ముప్పుగా మారుతున్నాయని స్పష్టం చేసింది. క్లీన్ కేరళ కంపెనీ సహకారంతో ప్రారంభించబడిన ఈ ప్రాజెక్టును తిరువనంతపురం, కన్నూర్‌లలో ప్రారంభించనున్నారు. ఇప్పటికే ఇలాంటి బాటిల్-రిటర్న్ వ్యవస్థను విజయవంతంగా అమలు చేసిన తమిళనాడు నుండి రాష్ట్రం ప్రేరణ పొందింది.

# బాబోయ్.. ఇది బాహుబలి కారు అండీ.! 754 కిమీ రేంజ్.. ధర తెలిస్తే బిత్తరపోతారు

కారు కొనుగోలు చేయాలనుకుంటున్నారా.? అయితే మీకోసం ఇది.. ఈ కారు రూ. 3 లక్షలు తక్కువగా దొరుకుతోంది. మరి ఆ కారు ఫీచర్లు ఏంటి.? ధర ఎంత.? ఫ్యూయల్ మైలేజ్ ఏంటి.? అనే విషయాలు ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా మరి. జూలై నెలలో పలు ప్రముఖ కార్ల తయారీ సంస్థలు ప్రీమియం, కార్లపై డిస్కౌంట్లను అందిస్తోన్న సంగతి తెలిసిందే. అందులో ఒకటి వోక్స్‌వ్యాగన్ టిగువాన్ లైన్.. ఈ కారు ప్రస్తుతం రూ. 3 లక్షల భారీ తగ్గింపునకు దొరుకుతోంది. సరిగ్గా 90 రోజుల క్రితం మార్కెట్‌లోకి వచ్చిన ఈ కారు.. ఆ సమయంలో రూ. 49 లక్షలు(ఎక్స్-షోరూమ్) పలికింది. ఈ ప్రీమియం ఆల్-వీల్ డ్రైవ్ ఇప్పుడు ప్రత్యేకమైన డిస్కౌంట్లతో రూ. 46 లక్షలకే కస్టమర్లకు అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రయోజనాలను నగదు, ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ డిస్కౌంట్ రూపంలో పొందవచ్చు.



### వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఇంజిన్

వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్ లైన్ 2.0-లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజిన్ 204 బిహెచ్‌పి, 320 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 7-స్పీడ్ డ్యూయల్-క్లచ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ద్వారా 4 చక్రాలకు శక్తిని అందిస్తుంది. ఈ ఆల్-వీల్ డ్రైవ్ 7.1 సెకన్లలో 0 నుంచి 100 కిమీ వేగాన్ని అందుకుంటుంది. అలాగే గరిష్టంగా 229 కిమీ వేగాన్ని కలిగి ఉంటుంది. టిగువాన్ ఆర్ లైన్ పెట్రోల్ వేరియంట్ కారు కాగా.. ఇది లీటర్‌కు 12.58 కిమీ మైలేజ్ అందిస్తుంది. అలాగే దీని పెట్రోల్ ట్యాంక్ క్యాపసిటీ 60 లీటర్లుగా ఉంది.

### వోక్స్‌వ్యాగన్ టిగువాన్ క్యాబిన్

ఈ వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లేకు అనువుగా ఉండే 15-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌ను కూడా కలిగి ఉంది. ఇది బ్యాడ్జింగ్‌తో కూడిన మూడు-స్పోక్ స్టీరింగ్ వీల్, వెనుక భాగంలో 10.3-అంగుళాల పూర్తి డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ ఉన్నాయి.

### వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్ ఫీచర్లు

వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్ లైన్ రెండు ఫోన్‌లకు వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్, మసాజింగ్ ఫ్రంట్ సీట్లు, ట్రై-జోన్ క్లైమేట్ కంట్రోల్, పనోరమిక్ సన్‌రూఫ్, లెవల్ 2 ఎయిర్‌బ్యాగ్‌లు, వోక్స్‌వ్యాగన్ పార్క్ అసిస్ట్ ప్లస్ టెక్నాలజీ లాంటి ఫీచర్లు అందిస్తోంది.

### వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్ కలర్ ఆప్షన్స్

ఈ ప్రీమియం 6 రంగులలో మార్కెట్‌లోకి అందుబాటులో ఉంది: ఆయిస్టర్ సిల్వర్ మెటాలిక్, గ్రానడిల్లా బ్లాక్ మెటాలిక్, సిప్రెస్సినో గ్రీన్ మెటాలిక్, ఓరిక్స్ వైట్ మదర్ ఆఫ్ పెర్ల్ ఎఫెక్ట్, నైట్‌షేడ్ బ్లూ మెటాలిక్, పెర్సిమోన్ రెడ్ మెటాలిక్.

# జపాన్‌ను అధిగమించి భారతదేశం.. మూడవ అతిపెద్ద సౌరశక్తి ఉత్పత్తిదారుగా అవతరణ!



సౌరశక్తి ఉత్పత్తిలో జపాన్‌ను వెనక్కి నెట్టి భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశంగా అవతరించిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ నుండి వచ్చిన డేటాను ఉటంకిస్తూ, భారతదేశం ఇప్పటివరకు 1,08,494 గిగావాట్ అవర్ సౌరశక్తిని ఉత్పత్తి చేసిందని, జపాన్ 96,459 సౌరశక్తిని ఉత్పత్తి చేసిందని ఇంధన మంత్రి అన్నారు. భారతదేశం జపాన్‌ను అధిగమించింది. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద సౌరశక్తి ఉత్పత్తిదారుగా అవతరించిందని కేంద్ర ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ నుండి డేటాను ఆయన ప్రస్తావించారు. భారతదేశం ఇప్పటివరకు 1,08,494 గిగావాట్ గంటల సౌరశక్తిని ఉత్పత్తి చేసిందని, జపాన్ 96,459 సౌరశక్తిని మాత్రమే ఉత్పత్తి చేసిందని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచ క్లీన్ ఎనర్జీ విప్లవానికి నాయకత్వం వహిస్తోందని కేంద్ర మంత్రి అన్నారు. 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన ఆధారిత విద్యుత్ సామర్థ్యం అనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని చేరుకోవడానికి భారత్ బహుముఖ విధానంతో పనిచేస్తున్నందున ఈ విజయం సాధ్యమైందన్నారు. ఈ దిశలో భారతదేశం సాధించిన పురోగతి ఇంధన భద్రతను పెంచడమే కాకుండా ప్రపంచ వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా ఒక బలమైన అడుగుగా కూడా నిరూపితమైందన్నారు. అంతర్జాతీయ ఇంధన సంస్థ 2024 డేటా ప్రకారం, సౌర సామర్థ్య వృద్ధిలో చైనా ముందుంది. ఇది 2023లో 260 గిగావాట్లను ఉత్పత్తి చేసింది. ఇది మునుపటి సంవత్సరం కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. చైనా 14వ పునరుత్పాదక ఇంధన ప్రణాళిక 2022లో అమలు చేయడానికి ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకుంది.


## అనుష్కా శెట్టి 'ఘాటి' రిలీజ్ అప్పుడేనా?



అనుష్కా శెట్టి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఘాటి'. ఈ సినిమాలో విక్రమ్ ప్రభు మరో కీలక పాత్రలో నటించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో జాగర్ల మూడి రాధాకృష్ణ (క్రిష్) దర్శకత్వంలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. జూలైలో విడుదల కావాల్సిన ఈ సినిమా రిలీజ్ వాయిదా పడిన సంగతి తెలిసిందే. కాగా ఈ సినిమాను నవంబరులో రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారట మేకర్స్. వీఎఫ్ఎక్స్ వర్క్స్‌పై మరింత శ్రద్ధ పెట్టి, మంచి క్వాలిటీతో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్నది టీమ్ ప్లాన్. దీంతో ఓ దశలో సెప్టెంబరులో రిలీజ్ అనుకున్నప్పటికీ నవంబరులో అయితే మరిన్ని థియేటర్స్ కూడా దొరకుతాయని, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్‌కు మరింత సమయం లభిస్తుందని కూడా చిత్రయూనిట్ ఆలోచిస్తోందట. అయితే ఈ విషయంపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది. 'ఘాటి' సినిమా తెలుగు, తమిళ, హిందీ, మలయాళంతో సహా పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానుంది. ఈ సినిమాకు సంగీతం: నాగవెల్లి విద్యాసాగర్.

## శివకార్తికేయన్ 'మదరాశి' నుంచి 'సెలవిక కన్నమ్మా' రిలీజ్

తమిళ నటుడు శివకార్తికేయన్ నటిస్తున్న తాజా చిత్రం 'మదరాశి' ఈ సినిమాకు దిగ్గజ దర్శకుడు మురుగదాస్ దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీ లక్ష్మీ మూవీస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'అమరన్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత శివకార్తికేయన్ నుంచి ఈ సినిమా వస్తుండటంతో మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ చిత్రం సెప్టెంబర్ 5, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కన్నడ నటి రుక్మిణి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ మొదటి సింగిల్ 'సెలవిక కన్నమ్మా' అనే పాటను విడుదల చేశారు. లవ్ ఫెయిల్యూర్‌గా ఈ పాట ఉండబోతుందని లిరిక్స్ చూస్తే అర్థమవుతుంది.








## ఓటీటీలో 'హరి హర వీరమల్లు'.. నెలరోజుల్లోనే స్ట్రీమింగ్!


పవన్ కల్యాణ్ నటించిన తొలి పాన్-ఇండియన్ సినిమ 'హరి హర వీరమల్లు' నెలరోజుల్లోనే ఓటీటీలోకి రానుంది. ఈమేరకు సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంది. జులై 24న విడుదలైన ఈ చిత్రానికి క్రిష్, జ్యోతికృష్ణ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. సుమారు రూ. 250 కోట్లతో ఎ.ఎం.రత్నం నిర్మించారు. అయితే, మొదటి ఆటతోనే భారీ డిజాస్టర్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో సుమారు రూ. 110 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ మాత్రమే సాధించినట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి రానుందని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. 'హరి హర వీరమల్లు' ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ఆగష్టు 22న ఈ చిత్రాన్ని ఓటీటీలో విడుదల చేయాలని మొదట డీల్ సెట్ చేసుకున్నారట. అయితే, సినిమా డిజాస్టర్‌గా మిగలడంతో నిర్మాతలు తమ ప్లాన్‌లో మార్పులు చేస్తున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వైరల్ అవుతుంది. తాజా సమాచారం ప్రకారం వీరమల్లు డిజిటల్ విడుదల విషయంలో పరిశీలిస్తున్నారట.. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్ట్రీమింగ్‌కు తీసుకురావలనే ప్లాన్‌లో ఉన్నారట. అదే జరిగితే 30రోజుల్లోనే ఓటీటీలోకి వచ్చేసినట్లు అవుతుంది. అయితే, ఓటీటీ విడుదల విషయంలో మేకర్స్ ఎలాంటి ప్రకటన చేయలేదు. 'హరి హర వీరమల్లు' విడుదలతోపాటు వివాదాలను కూడా తీసుకొచ్చింది. కోహినూర్ వజ్రానికి చరిత్రలో ఒక ప్రత్యేక స్థానమున్నది. దానిది అంతర్జాతీయ ఖ్యాతి. అయితే, ఈ చారిత్రక అంశాల మధ్య వీరమల్లు అనే కల్పిత పాత్రను ప్రవేశపెట్టి ఈ సినిమా తీయడంతో చాలామంది తప్పుబట్టారు. కల్పిత వీరమల్లు ఔరంగజేబుతో పోరాడి గోల్కొండకు వజ్రాన్ని ఎలా తీసుకువస్తాడనేది సినిమా కథగా చెప్పడం ఏంటంటూ విమర్శించారు. ఫాంటసీ పేరుతో చరిత్రను వక్రీకరించడం.. ఆ వక్రీకరణ ద్వారా సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా సినిమా ఉందంటూ కొందరు పేర్కొన్నారు. ఇలా అనేక కారణాల వల్ల సినిమాకు ఎక్కువ నష్టం జరిగింది.

## కింగ్డమ్ ఫస్ట్‌డే కలెక్షన్స్.. కెరీర్ బిగ్గెస్ట్ ఓపెనింగ్

హీరో విజయ్ దేవరకొండ కోటి ఆశలు పెట్టుకున్న కింగ్డమ్ మూవీ జూలై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు కొంత నెగెటివ్ టాక్ ఉన్నప్పటికీ పాజిటివ్ టాకే ఎక్కువగా వినిపిస్తోంది. దీంతో ఫస్ట్ రోజు కలెక్షన్స్ ఎంతన్నదానిపై అందరి దృష్టి పడింది. కానీ, ఎవరి లెక్కలకు అందనంతంగా భారీ కలెక్షన్స్ వచ్చాయి. కింగ్డమ్.. తొలి రోజు ఏకంగా రూ.39 కోట్లు రాబట్టింది.

**హిట్టు కొట్టినం :** ఈ మేరకు చిత్రయూనిట్ అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌ను రౌడీ హీరో షేర్ చేస్తూ మనం (హిట్) కొట్టినం అని సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ఇది విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్..! ఇకపోతే కింగ్డమ్ వీకెండ్‌లో రాలేదు, అందులోనూ హాలీడే అసలే లేదు. అయినా ఈ రేంజ్‌లో కలెక్షన్స్ రావడంతో విజయ్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. లైగర్ మూవీ వచ్చినప్పుడు ఎన్నెన్ని మాటలన్నారు.. అప్పుడు ఎత్తిన నోళ్లు దించుకునేలా మా హీరో కింగ్డమ్‌తో సమాధానం చెప్పాడని సంతోషపడుతున్నారు.

**ఆ సినిమాలతోనే పోటీ :** అయితే ఈ చిత్రానికి.. మహావతార్ నరసింహ, సయారా చిత్రాల నుంచి గట్టి పోటీనే ఉంది. హరిహర వీరమల్లును జనాలు ఎలాగో లైట్ తీసుకున్నారు కాబట్టి ఇదేమంత పోటీ కాదు. ముమ్ముందు కింగ్డమ్ ఎన్ని బాక్సాఫీస్ రికార్డులు బ్రేక్ చేస్తుందో చూడాలి! కింగ్డమ్ సినిమా విషయానికి వస్తే.. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే హీరోహీరోయిన్లుగా నటించారు. సత్యదేవ్, వెంకటేశ్, కసిరెడ్డి కీలక పాత్రలు పోషించారు. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. అనిరుద్ రవిచందర్ సంగీతం అందించాడు




## నాని 'ది ప్యారడైజ్' గ్యాంగ్‌స్టర్ లుక్ వైరల్.. 2026లో మోస్ట్ అవైటెడ్ మూవీగా..!

దసరా విజయంతో నేషనల్ లెవెల్‌కి ఎదిగిన నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు మరోసారి డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో జట్టుకట్టాడు. ఈ కాంబినేషన్‌లో రూపొందుతున్న కొత్త యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను నాని కెరీర్‌లోనే అతిపెద్ద బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. 1980-90 సమయంలో హైదరాబాదు గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించనుండగా, ఈ ప్రాజెక్ట్‌ను 2026 మార్చి 26న గ్లోబల్‌గా విడుదల చేయనున్నారు. ఇటీవల లీక్ అయిన నాని లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. పొడవాటి జుట్టు, గడ్డంతో నాని మాస్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపిస్తున్న ఈ లుక్‌కి అభిమానులు ఫిదా అయ్యారు. "ఇది నాని కెరీర్‌లో బెస్ట్ లుక్" అంటూ కామెంట్ల వర్షం కురుస్తోంది. గతంలో 'దసరా'లో వచ్చిన రఫ్ అండ్ టఫ్ లుక్‌ను మించి ఉండేలా ఈ గెటప్ ఉండడం సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. నాని ఈ సినిమాకోసం ఫిజికల్‌గా చాలా మారిపోయారు. లీన్‌గా, మసిల్డ్ బాడీతో అద్భుతంగా ట్రాన్స్‌ఫామ్ అయిన నాని, ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్‌తో స్క్రీన్‌ను షేక్ చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్.సినిమాకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఆల్బమ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మోహన్ బాబు, కయాదు లోహార్, రాఘవ జూయల్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన 'రా స్టేట్‌మెంట్' వీడియోకు విశేష స్పందన వచ్చింది. ప్యారడైజ్‌కి సంబంధించిన ప్రతి అప్డేట్‌కు ప్రేక్షకులు ఉత్సాహంగా స్పందిస్తున్నారు. ఈ క్రేజ్ చూస్తుంటే, 'ది ప్యారడైజ్' 2026లోనే కాదు, నాని కెరీర్‌లో కూడా ఓ మైలురాయిగా నిలవనుందని నిశ్చయంగా చెప్పవచ్చు. మూవీ కోసం ఫ్యాన్స్ అయితే ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## అశ్విన్‌బాబు బర్త్ డే స్పెషల్.. వచ్చినవాడు గౌతమ్ నుంచి పోస్టర్ రిలీజ్

అశ్విన్‌బాబు హీరోగా మామిడాల ఎం.ఆర్.కృష్ణ దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి రూపొందిస్తున్న మెడికల్ యాక్షన్ మిస్టరీ 'వచ్చినవాడు గౌతమ్'. ఇవాళ (ఆగస్టు 1) అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకు విషెస్ చెబుతూ మేకర్స్ ఒక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో అశ్విన్‌బాబు ఇంటెన్స్ లుక్‌లో కనిపించాడు. కాగా, ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్ మంచి బజ్ క్రియేట్ చేసింది. 'ధర్మం దారి తప్పినప్పుడు.. ఏ అవతారం రానప్పుడు.. వచ్చినవాడు గౌతమ్' అంటూ మంచు మనోజ్ వాయిస్ ఓవర్‌తో మొదలయ్యే టీజర్ కథానేపథ్యం, యాక్షన్ ఆసక్తిని రేకిత్తించాయి. ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయ్యింది. ఇటీవల భారీ బడ్జెట్‌తో హైవోల్టేజ్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీతో ఈ యాక్షన్ సీక్వెన్స్ తీశారు.ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురలీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,%ఋ% గణేష్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. %వీ =% వర్మా ఎడిటర్.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332